విడిప్రతి ౧కి ౧ అణా

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును.

సం॥ చందా రూ. ౬ | Monday 9—9—1935 | అర్ధ సం॥ చందా రూ. ౩

సంపుటము ౧౦. | తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. | సంచిక ౩౪.

శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ భాద్రపద శు॥ ౧౧ సోమవారము. ౯ అగస్టు ౧౩౪౪ ఫ.

అరవిందుడు

జీవితము - సందేశము

ఆగస్టు 15వ తేదీ పుదుచ్చేరి నగరమున అరవిందుని జన్మదిన మహోత్సవము జరుపబడినది. యావద్భారతవర్షమునుండియు సుమారు ఏడెనిమిదివందల యాత్రికులు ప్రత్యేకము అరవిందయోగీంద్రుని దర్శనార్థము విచ్చేసిరి. అరవిందయోగి సంవత్సరమునకు మూడు పర్యాయములు మాత్రమే ఇతరులకు దర్శనమిచ్చెదరు. జన్మదినము వానిలోనొకటి. [illegible] నాడు దర్శనార్థ వచ్చిన యాత్రికులకు పేర్లను వివరములతో వ్రాసికొని వెడలిరి

అరవిందఘోషు ౧౮౭౨ ఆగష్టు ౧౫-వ తేదీలో జన్మించెను. ఆయన జన్మించినప్పుడు భారతదేశము ప్రాచ్య పాశ్చాత్య సమ్మేళన సంగమముగ నుండెను. పాశ్చాత్య నాగరికతతోటి సంపర్కమువలన వచ్చిన యుగము యొక్క [illegible] భాగమున [illegible] భారత దేశమునందు క్రొత్తజీవము మొలక లెత్తుచుండెను. అట్టి కాలమున పుట్టినవాడు పుదుచ్చేరిలో మహాయోగియైయున్న అరవింద ఘోషు.

అట్టి కాలమున పుట్టినవానియందు బాల్యము నుండియు పాశ్చాత్య దేశములందు విజ్ఞానము సంపాదించుట ఒక ఆశ్చర్యము కాదు. అరవిందఘోషు యింగ్లాండులో బాల్యము నుండియు విద్యగడించి, కేంబ్రిడ్జి కాలేజినుండి మొదటి తరగతిలో పరీక్షయం దుత్తీర్ణుడయ్యెను. కాని అరవిందుని యందు కనబడిన విశేషమేమన అతడు ౧౪ యేండ్లకాలము ఇంగ్లండులో గడిపి అక్కడి విజ్ఞానమందు మొదటి తరగతిలో ఉత్తీర్ణుడై పేరుగాంచుచుండిన క్రమమున ఆ కాలములో సంపూర్ణముగా ఆ పాశ్చాత్య విజ్ఞానమునకే యుపయోగించినను వారి ఆచార వ్యవహారములను, భావములను యూరోపీయ పద్ధతికి దాసులు కాలేదు. అంతేకాక పాశ్చాత్య విజ్ఞానమందు విశేషముగ పరిగణించదగు ఆ పదార్థతత్వ పరిశోధనయు, ఆ విమర్శనా బుద్ధియు అరవిందుని ప్రాచ్యదేశపు తత్వజ్ఞానమునకు క్రొత్తభాషణముల నొసంగగల శక్తి నిచ్చినవి. అతనియందు ప్రాచ్యుల మహాశక్తియు, పాశ్చాత్యుల భౌతిక పదార్థ పరిశీలన విచక్షణా విమర్శన శక్తులును అపూర్వమగు సమ్మేళనము పొందినవి. అరవిందునికి ౧౮ యేండ్లు దాటనేలేదు, అతనియందు కవిత్వబీజము దుర్గమ వేదాంత మార్గమును సుఖానుభవయోగ్యముగ జేసినది. అతని ఆంగ్లభాషా కవిత్వము అనేకులచే ప్రశంసనందినది.

అరవిందుడు ఇంగ్లాండులో విద్య ముగించి యిండియాకు వచ్చి బరోడా మహారాజుకు అంతరంగికుడయ్యెను. బరోడా సంస్థాన కళాశాలలో వైస్ ప్రిన్సిపాలుగను కూడ అరవిందుడు కొంతకాలము పనిచేసెను. ఈ యుద్యోగకాలములో వారు ప్రాచ్య విజ్ఞానమునకై కృషిచేసిరి. వారు చదివిన గ్రంథముల నన్నిటిని వారు సంపూర్ణముగా అవగాహన చేసికొని, జీర్ణించుకొని వాటిపై పాశ్చాత్యుల కందరికిని అర్థమగునట్లు ఇంగ్లీషు భాషలో అద్భుతమైన స్వతంత్ర విమర్శన గ్రంథములను వ్రాసియున్నారు వాటిలో భగవద్గీతనుగూర్చి వ్రాయబడిన వ్యాసములును, వేద రహస్యమను గ్రంథమును, ఉపనిషత్తులపై వ్యాఖ్యలును ముఖ్యముగ పేర్కొనదగినవి. ఇవి ఆధునికముగ ప్రకటింపబడినవి. అరవిందుడు చదువుటయు నేర్చుకొనుటయు మాత్రమేగాక, నేర్చుకొనిన దానిని అభ్యాసమందుంచి ప్రఖ్యాతిగనెను. కావుననే ఇతరులకనేకులకు ప్రాచ్య విజ్ఞానమందలి యేవేవి ఆచరణ సాధ్యములుగాని విషయములన్నియు వారికి ఉన్నతమైన భ్రమలుగాక వాస్తవములయ్యెను.

సతీ సమేతుడగు అరవిందుడు

బరోడాలో ఉద్యోగమునందున్నప్పుడు తీయబడిన ఛాయాచిత్రము.

అరవిందయోగి

ఇట్లు ప్రాచ్య పాశ్చాత్య విజ్ఞాన సమ్మేళనా ఫలితముగా అరవిందుని యందు నూతన నిర్మాణముల భావములుత్పన్నములయ్యెను. ఆ భావములను ఆచరణకు తెచ్చుటకు వారు అవకాశమునకై వేచియుండిరి. వారికి అప్పటి విద్యాబోధన పద్ధతి యెంతమాత్రమును సమ్మతము కాలేదు. విదేశీయుల భాషయగు యింగ్లీషులో భారతీయులకు విద్యనేర్పుటచే వారిశ్రమ యెక్కువగా భాషాజ్ఞానము నార్జించుటలో వ్యయమగుచు బాలుర స్వతంత్రతీక్ష్ణమేధాశక్తులకుగాని ఆత్మశక్తినిగని వికాసము నొందించుటకు అవకాశమే శూన్యమగుచుండెనని అరవిందుడు స్పష్టముగ గ్రహించెను. నేటి విశ్వవిద్యాలయములలో విద్యనేర్పుపద్ధతి మూడు పుస్తకములు కంఠపాఠము చేసి యెట్లో వాటిని జ్ఞాపకముంచుకొని పరీక్షలలో వాటిని అప్పగించి పరీక్షయైన వెంటనే పుస్తకములలో నొకటికూడ జ్ఞాపకముంచినట్లు మఱచిపోవుటకే ప్రోత్సాహమొసగుచున్నదిగాని గ్రంథములలో నేమున్నది విమర్శనాబుద్ధితో పరిశీలించి మనస్సులో జీర్ణించుకొని క్రొత్తరచనల జేయుటకు ప్రోత్సాహమిచ్చునదిగ లేదని అరవిందుడు తలచెను. అందుచే యీలోపముల నన్నిటిని తీసివేయదలచి అరవిందుడు జాతీయపద్ధతిపై నానాశాస్త్రవిజ్ఞానమును కూడ చేర్చి యువకులకు విద్యనేర్పువిధానమును సిద్ధపరచెను. ఆ విధానముయొక్క ముఖ్యసూత్రములు విపులముగా వారి "జాతీయవిద్యావిధానము" గ్రంథములో చర్చింపబడియున్నవి. "ప్రతి బాలునికిని తనలో యేయే మంచిశక్తి గలదో దానినంతయు వికసింపజేసికొనుటకు తగిన అవకాశములను, ప్రోత్సాహమును యివ్వవలెను. తల్లిదండ్రులుగాని, గురువుగాని యిష్టపడువిద్యను బాలునికి బలవంతమువలనను నేర్పించుటవోటు అజ్ఞానము, మూఢవిశ్వాసము. వానివాని ప్రకృతికితగిన విద్యను నేర్పించవలయును.

[౧౦వ పేజీ చూడుడు]

మా చిన్న కథ

విఫల జీవి!

శ్రీ బొడ్డు బాపిరాజుగారు

నేనూ మా రాముడూ కలసి పెద్ద స్టేషన్ వైపు షికారుగా బయల్దేరాం. నేను వచ్చి రెండు మూడు రోజులైంది. ఎప్పుడు బయల్దేరినా అక్కడికి యిక్కడికి అని వాయిదా వేసేవాడు రాముడు. చివరకు రేపు యెనిమిది గంటల బండిలో వెళ్లడానికి నిశ్చితమైంది.

రాముడి మేనమామల వూరు రాజమండ్రి. మా సొంత గ్రామం కడియం. నేనూ రాముడూ కలసి యింటర్ చదివాం. పరీక్షలు పోగానే స్కూలు మానడం యిద్దరికీ ఒక్కసారే తటస్థమైంది. అతి నేలూరుకు నేను కడియానికి దారితీశాం. ఇదంతా పదేళ్ల క్రింద సంగతి. అప్పటి నుండి తిరిగి కేటికేరకు యిద్దరం కలుసుకోలేదు. ఈ మధ్యకాలంలో మా యిద్దరికీ మా వుత్తర ప్రత్యుత్తరాలు కూడా ఆట్టే నడిచిన జ్ఞాపకం లేదు. కాని, నేను రాజమండ్రి వచ్చినప్పుడు రాముడి మేనమామ కనపడితే, "ఏమండీ! రాముడుదగ్గరనుంచి వుత్తరాలొస్తున్నయ్యా?" అని అడగడం మామూలు. అయన "వస్తున్నాయి. ఈ మధ్యనే రాముడి కొక మగపిల్ల" డనో "ఇంతవరకూ వుత్తరం రాలేదు వెళ్లిపోయింది." అనో "బహుశా యీ సంక్రాంతికి యిక్కడికు వస్తా" ననో ఏదో ఒకటి చెప్పేవాడు.

పదేళ్ళంటే సామాన్యమా! కావలసినంత మార్పు కలిగించడానికి చాలినంత సమయము. అప్పటి మా జీవితములు బాధ్యతలేని ఆనందంలో వికసిస్తూవున్న పువ్వులు. ఇప్పటి జీవితాలు వెలుగు నీడలతో మిశ్రితమైన సాయంకాలములోని తామరపువ్వులు. అతని కిద్దరు పిల్లలు. ముసలి తల్లి, భార్యా వాకొక మా పిల్లడు యిల్లాలు. జిల్లా కోర్టులో క్లర్కు అతను. నెలకు పదిహేనురాయ లిచ్చే షావుకారు గుమాస్తాను నేను. మాలో కెమార్పులు వచ్చినా వున్న స్నేహం పోలేదు.

పది రూపాయల టిక్కెట్ల పండుగలో మా యిటువంటి ప్రోద్బలం నాకున్న వుత్సాహం రెండూ కలసి యిల్లు బయల్దేరించాయి. మరచిపోయాను యీ రెంటికంటే ముఖ్యమయింది మా చంటివాడి తిరుపతి మొక్కు. వెంకన్న మీద కట్టిన తలనీలాలు జాగ్రత్తగా తీసుకొని వెళ్ళి ఋణ శుద్ధి చేసుకోవడం ఏ నాటికైనా మంచిది!

కంచి, కాళహస్తి, తిరుపతి, తిరువళ్ళూరు ఇత్యాదులు దర్శించి గడించుకొన్న పుణ్యం కంటె పడ్డ శ్రమ యెక్కువైనట్లు మా మొగాలే చెప్పగలవు. ఇంకో పది పండ్రెండు రోజులు గడువుండగానే ఏలూరు చేరుకొన్నాం. మా ప్రోగ్రాములో ఏలూరుకూడా వేసుకొన్నదే మా రాముడు మా కుటుంబానికి హృదయ పూర్వకంగా అతిథ్యం యిచ్చాడు.

ఒక్కసారి స్నేహితులం యిద్దరం తిరిగి విద్యార్థిదశ అనుభవించాం ఆరెండు రోజుల్లో, మా విద్యార్థిజీవితం అంతా అరెండురోజుల్లో, సింహావలోకనం చేసుకొన్నాం. సహాధ్యాయుల సంగతులు, ఉపాధ్యాయుల ఉలికిపాట్లు అన్నీ మా ప్రసంగంలో దొర్లిపోయేవి. అంతు పొంతులేని మా సంభాషణ వింటూ యిల్లాండ్రిద్దరు తెగ నవ్వుకొనేవారు. ఈ రెండు రోజులే మా ప్రయాణానికి సార్థకమయిన రోజులు. రాముడికి నాలుగేళ్ళ కూతురు. పేరు సరోజిని అందాల బరిణ. మావాడి కైదున్నరేళ్ళు. భాస్కరం పేరు. వాళ్ళిద్దరకూ పెళ్ళిచేస్తే యీడు జోడూ అని మా దొడ్డ పాపల ముచ్చట్లు. వియ్యాల వారిభోగం అప్పటినుంచే అనుభవిస్తున్నాం. బండి వరకు కోసం పెద్దుదుల, కావలసినంత యిష్టాగోష్టి. నిజం చెప్పవలసివస్తే నేనూ మా రాముడు కూడా ఆ యిద్దరి పిల్లల్ని చూచి వియ్యమందితే బాగుంటుందేమో అని అనుకోకమానలేదు.

కర్రస్టాప్ దగ్గరకు వచ్చాం. అక్కడొక పిచ్చిది రెండు చేతుల్లో ప్రమిదలు పుచ్చుకొని ఏదో పోయిన వస్తువు వెదుకుతూ వున్నట్లుంది. మొలకొక పీలిక గోనెగుడ్డ తప్ప శరీరాని కింకేమీ అచ్ఛాదనంలేదు. ఆ వ్యక్తిని చూస్తే ఎంత క్రొత్తవారయినా ఆకర్షింప బడుతారు. ఆ దేహచ్ఛాయ, కిరీటంలాగా చుట్టుకొన్న ఆ దీర్ఘజట ఆమె యౌవన విలాస సౌరభము పసిపట్టడానికి దొరికే చిహ్నాలంటే కల్పనకాదు ఒకప్పు డెన్ని పరవాలమాటున గోప్యంగా పెరిగిన శరీరమో అది! ఆ పిచ్చిదాన్ని చూస్తూ "జీవితంలో వైరాగ్యభావ మీమెకీ స్థితి తెచ్చిపెట్టిందో!" అన్నాను సరదాగా మా రాముడితో. రాముడందుకొని "ఆకథ చాలావుంది చెప్పడానికి" అన్నాడు.

ఆమాటలే చెప్పుకొంటూ మైదానం ప్రక్కనుండి వెళ్లి పాలగూడెం వెళ్లే బ్రిడ్జి గట్టుమీద కూలబడ్డాం. రాముడు మాట ముగిస్తూ "పిచ్చిదాని కథంతా సాంతముగా చెపుతా విను" మంటూ ప్రారంభించాడు.

"ఇస్మాయిల్ చాలా మంచివాడు. భార్య అమీనాబీ కూడా నిదానస్థురాలు. మాయింటి కెదురుగా వున్న చిన్న సందు చివరే కాపురం వుండేవారు. గొప్ప ధనవంతులు కాకపోయినా కూటికీ గుడ్డకు లోపంలేదు. అసలు వంశం మాత్రం జాతంకలదే. ఇస్మాయిల్ పెత్తండ్రి పినతండ్రి బిడ్డలు అందరూ ఆస్తిపరులు పాపం! నష్టముల వల్ల యితని ఆస్తి సంకుచితమై పోయింది. యిస్మాయిల్ బాగా చదువుకున్నాడు. వాళ్ల ఉర్దూలో గజల్ వ్రాసే పాట సామర్థ్యం వుంది. స్కూలు ఫైనల్ పూర్తి చేశాడు. ఆ కుటుంబంతో అంత పరిచయం వుండడానికి కారణ మేమిటంటే నా యెనిమిదేళ్ళ తొమ్మిదేళ్ళ వయసులో వాళింటికెళ్లి చదువుకొనే వాణ్ణి. అయిదారు గురు పిల్లలకు ట్యూషన్ చెపుతూ వారిచ్చే ధ్యనమో దుగ్గానో పుచ్చుకొంటూ వుండేవాడు.

ఆ దంపతులకు చాల కాలంవరకు సంతానమేలేదు నేనంటే మా నాన్నకు తనకూవుండే పరిచయం కారణంగా చాల ప్రేమించేవాడు. చదువులో కూడా అందరికంటే నేనే చురుకుగా వుండేవాణ్ణి అమీనాబీ కూడా నేనంటే మక్కువతో చూసేది. దొడ్లో జామచెట్టున పండిన మొదటిపంటకు నేనే హక్కుదారుడను. ఇస్మాయిల్ తో పాటు మధ్యాహ్నము నాకూ "చా"లో వాటావుంది—ఇది మాత్రం రహస్యం. తక్కిన విద్యార్థులకు తెలియదు.—ఆ దంపతులు చూపిన ఆదరం తలచుకొంటే యిప్పటికీ ఎట్లాగో వుంటుంది. ప్రేమకు జాతిమత భేదాలు లేవు!

పెద్ద కాలానికి వచ్చింతరువాత వాళ్ళ ప్రార్థనకు ప్రత్యుత్తరంగా ఇనాయితుల్లాఖాన్ జన్మించాడు ఇనాయితుల్లాఖాన్ ను అల్లాతో సమానంగా చూచేవారు వారి కళ్ళకతను సూర్యుడు. అతని హుకుంలో తల్లి దండ్రులిద్దరూ గులాంలు. పండిపోయిన యిస్మాయిల్ దాడీతో యినాయితుల్లాఖాన్ ఆడుకొంటూ కిలకిల లాడేవాడు. అనవ్వులో యిస్మాయిల్ మనసులో కోటి గులాబులు వికసించేవి స్వర్గం నుండి జారిపడిన పారిజాతంలాగా పెంచారు ఆ కుఱ్ఱవాణ్ణి. అతనేవారికి దునియా అంతాను

ఇనాయితుల్లాఖాన్ పెరుగుతూ వున్నట్లు యిస్మాయిల్ వ్యాధికూడా పెరుగుతూ వుంది. యిస్మాయిల్ కు అప్పుడప్పు డుబ్బసం వుండేది కాని, ఇనాయితుల్లాఖాన్ పుట్టుకలనుండి తియ్యకుండా వుండేది అతని కా వ్యాధివలన జీవితం మీదకూడా అసహ్యం వేసింది. అతనికి కొడుకు పుట్టాడన్న సంతోషం లేకుండా చేసింది పాడువ్యాధి! చివరకు ఆరోగమే అతని ప్రాణా లపహరించింది. తండ్రి పోయేటప్పటికి యినాయితుల్లాఖాన్ కు యెనిమిది తొమ్మిదేళ్లుంటాయి అప్పటికి అమినా బీకి షుమారు ముప్పై లోపుండేళ్ళుంటాయి. కాని, చూపులకు పాతికేళ్ళ పడుచులా కనిపించేది.

కరీం యిస్మాయిల్ పినతండ్రికొడుకు. ధనవంతుడు చిన్నప్పుడు అతను శ్రమపడి నేర్చుకొన్నది విలాసజీవనము. విచ్చిన మల్లెపూవులాగా కనుగందనివిధంగా వుంటాడతను వెళ్లు. అతనికన్ను అమీనాబీమీద యిదివరకే పడింది కాని చేనికి కంచెలా యిస్మాయిల్ అడ్డున్నాడు అతని అదృష్టం పండింది కాగా అడ్డుకాస్తా తీరింది

అన్నగారు పోవడంలోనే దిక్కులేనివారనే నెపంమీద పుట్టెడు దుఃఖంలో వున్న అమీనాబీని, తండ్రికోసం యేడ్చే కన్నమూయని యినాయితుల్లాఖాన్ ను తన యింటికి తీసుకు వెళ్లాడు. లోకం అతని ఔదార్యము నకు వెలుగా....

రోజులు గడిచినవి. ఏవిధాన చూచినా అమీనాబీ కరీంకు లొంగితీరవలసిన పరిస్థితులవి. కరీం చెరమెచ్చులకు ఆ అబలకన్నులు లొంగిపోయినవి అతని సంపత్తులో అమీనాబీ బుద్ధికి దిక్కులు తెలియ లేదు. కాని ఆమెలో శిథిలంకాగా మిగిలిన జ్ఞానలవం మూడేళ్లవరకు కరీంచేతులు ముందుకు రానివ్వలేదు. రోజులు గడచిన కొద్దీ హృదయంలో నిండివున్న యిస్మాయిల్ తలపులు హేమంత ప్రాతస్సులలలోని తుషార ప్రతిసీరలాగా మాయమై పోతూవున్నాయి. చివరకు కరీం కనిపెట్టుకొనివున్న రోజువచ్చింది!

యినాయితుల్లాఖాన్ కు మనస్సు రగిలిపోతూవుంది. తల్లిచర్యలు, కరీం విలాసములు చూస్తూవుంటే అతనిలోవున్న యిస్మాయిల్ రక్తం వుడుకెత్తుతూ వుంది. అతనికి కరీం యింట్లో గడియవుండడానికి యిష్టం కలుగలేదు, తనతల్లిపోయి నాటిభిమానమాత్రము అతనికి ముమ్మరమయ్యింది. ఇమామును ద్యూటీచేని అతని వయసు అన్నిటికీ తోడిచ్చింది.

తల్లిని తనతో రావలసిందనీ నిలవతీసి అడిగాడు. దానితో సముద్రంలో తుఫాను ప్రారంభమైంది. కరీం భాగ్యరేఖకు ఒకటి పో ఒకటి అడ్డు తగిలింది. నిత్యం తల్లీ కొడుకూ చేసే సంగ్రామాల ఫలితంగా అమీనాబీ తనను విడిచిపెట్టిపోవడమని గ్రహించుకొన్నాడురా కరీం. అతని తీవ్రాకాంక్షకు తృప్తి లేకపోయింది.

అంతా నాటక కథలాగా జరిగింది. కరీంతన కడ్డువస్తున్నాడన్న పగకొద్దీ యినాయితుల్లాఖాన్ ను చంపించాడు పాపం! అమీనాబీ కోసమే అతనీపని చేసింది అమీనాబీకీ యీ వృత్తాంతం తెలిసింది. యినాయితుల్లాఖాన్ కు అమీనా మనసులో వున్నంతస్థానం కరీంకు యెప్పుడులేదు. కరీంఅత్మ అమీనాబీలో ప్రతిఫలించింది. తనపుత్ర వాంఛకుని గుండెలో బాకు దించింది.

అది మొదలు లోకానికి అమీనాబీ పిచ్చిదయింది. అవిడకిక లోకంతోపనిలేదు. ఎప్పుడూ అక్రోశాన్వద్దదేవ్వరినమాతూ వుంటుంది. అశిథిలసమాధికయ్యలలో తన ముద్దుల యినాయితుల్లాఖాన్ ను వెదుకుతూ వుంటుంది. అతని గుండెచప్పుడు యింకా అప్పుడప్పుడు అక్కడ వినిపిస్తూ వుంటుందేమో!

రాముడు కళ్లలో నీళ్లు నిల్చాయి నా మనసులో చెయ్యిపెట్టి కలచినట్లయింది. అందరివు చరమాకాశంలోవున్న తెలికొంతులు చీకట్లలో కరిగిపోయాయి, దూరంగా రైలిరాము ట్రాఫలర్సు బంగళాదగ్గిరకొచ్చేటప్పటికి జాలిగా ఒక పాట వినిపించింది. "పిచ్చిదాని గొంతుకే!" అన్నాడతను, ఏ నేరుకొన్న దుఃఖం వుబికి వస్తూవుందో? పాపం పిచ్చిది!"

లేఖలు

హిందీవలన భారమా?

అయ్యా,

తమపత్రికలో ఒకఆంధ్రాభిమాని రహబరె దక్కన్ గారికి యీ ౧౫ ఏండ్లుగా తెలియని సంగతి హిందీవల్లన హైద్రాబాదులో ప్రవహించుటకు మొదలు పెట్టినంతనే ఏకాయేకి హిందువులపై చచ్చేఅంత ప్రేమవాహినిఆయన హృదయంలో పొంగిపోర్లిందనియు,హిందీభాషహిందూబాలుర నాజూకుమెదడుపై మోయలేనంతటి భారమని అంగలార్పి మొసలికన్నీటిని కాల్వలుగట్ట బొవురనిపేడ్చినాడని అభిప్రాయమిచ్చేజాబువ్రాసినది చదివినాకు ఏడ్వవలెనా నవ్వవలెనా ఏమియుతోచకమరికొన్ని సందేహాలు బాధించడము చేత తమపత్రికను శరణ్యము వేడుచున్నాను.

౧. హిందీఉర్దూ ఒకటేఅయినట్లైతే ఇంక భారము దేనిలోనున్నది?

౨. కేవలము లిపిలో భారమని యనిన ఆది హిందువుల కెన్నటికైన భారమా. హిందీలిపిలోని అక్షరములు "అ ఆ"లనుండి "క్ష"వరకుయితర హిందూ భాషలతో సరిసమానముగానున్నవి. ఉర్దూ లిపిఅన్ననో "అలిఫ్ బే"నుండి మొదలుకొని "యాయెమారూఫ్ యాయె మర్హూల్" వరకు సర్వహిందూ భాషాలిపులతో భిన్నించుచున్నవి. కావునహిందీలిపిని నేర్చుటలో,చదువుకొనుటలో ఉర్దూలిపి నేర్చి చదువుటలో వ్యయమగుకాలములో శతాంశముకూడ పట్టదుకదా.ఇదేనా భారము?

౩. ఒకవేళ హిందీ ఉర్దూలు ఒకటేకాక భిన్నభాషలందురా? అట్లైనహిందీ ఉర్దూ లెవ్వియు యావద్భారత వ్యవహారిక భాషలుకానేరవు. ఏలన సంఖ్యనుబట్టిచూచిన అవెప్పుడు ప్రథమస్థానము వహింపనేరవు.

౪. ఒకవేళఉర్దూభాషయే లింగ్వాఫ్రాంకా కావలెనని వాదించినఉర్దూవాదులు లిపిసంస్కారములో హిందీలిపి నొప్పుకొందురా? అట్లొప్పు కొనిన హిందువులకు ప్రత్యేకముగా హిందీ చదువవలసిన అవసరము తక్కువగును.

౫. ఒకవేళ మనప్రభువుగారి మాతృభాష హిందీయై, ముసల్మానులభాషయు హిందీయై, ఉత్తర హిందూస్థాన హిందువులభాష ఉర్దూయైయుండిన, నిజాంరాష్ట్రములో అట్టి ఉర్దూ ప్రచారము ప్రారంభమైయుండిన రహబరె దక్కన్ గారి వాదమప్పు డేపాకములో ఒదుచుండెను?

౬. ఈరాష్ట్రములో హిందీమాట్లాడువారి సంఖ్య చాలకొద్దియట. అందుచేతదాని ప్రచార మవసరములేదట. అట్లైన ఎక్కడెక్కడ భాషలు కొద్దిసంఖ్యాకులచే మాట్లాడబడు చుండునో అక్కడంతయు నట్టిభాషల ఉర్దూతోకూడ నణగద్రొక్కవలెనా?

౭. రహబర్ గారేనా కొన్నేండ్లక్రిందట,ఈ దేశభాషలను "ఉస్మానియా"లో త్రొక్కి వేయవలసినదని ప్రచండ సంపాదకీయము వ్రాసియుండినది తల్లిచెవులుకోసినవానికి పినతల్లిచెవులు బీరపూలన్నట్లు లక్షలకొలది జనులచే మాట్లాడబడు భాషలనుగురించియే వారిలో యభిప్రాయమట్లుండ కొద్దివేల సంఖ్యగలయీ రాష్ట్ర హిందీభాషనుగురించి తమ మనఃపూర్వకమగు నభిప్రాయ మిచ్చుటలో నేమి వింత గలదు.

ఇట్లు

ఆంధ్రాభిమాని నంబర్ ౨.

జాగీర్లలోని రైతులు

కొన్ని సందేహములు

మ. రా. రా. శ్రీ.

గోలకొండ పత్రికాధిపతిగారికి:—

అయ్యా,

జాగీర్లలోనుండు రైతులకుగల యిబ్బందులను దలచి వారిపైన కనికరముగలవారెవరైనను ఈక్రింది సందేహములు తీర్ప వేడుచున్నాను.

జాగీరులలో జాగీరుదారుకు చెల్లించవలసిన భూమిపన్నులు ఒకకొయాలు ఎన్ని సంవత్సరములలో చెల్లించవచ్చును. దీనికి కాలదోషమని (3) సంవత్సరములుగాని, హెచ్చుగాగాని కలదా, లేక ఎన్నిఏండ్ల ప్రాతబాకీలైనను జాగీరుదారు వసూలుచేసికొనవచ్చునా?

రైతులు భూమిసంబంధమైన పన్నులు బాకీయున్నచో, వారి స్థిరచరాస్తులను జప్తుచేసి హర్రాజుచేయించి పైకము తీసికొనుటకుజాగీరుదారుకుఅధికారముకలదా? ఇట్టిహక్కు సర్కారువారికి మాత్రమేకలదా?

ఈవిషయమైన సందేహములకు సమాధానములు ఖానూను యొక్క దఫాలసహా వ్రాసినచో పేదరైతులకు చాల తోడ్పడగలదు.

ఒకగ్రామరైతు.

కురువల మహాసభ

హైదరాబాదు

గతరెండుమాసములక్రింద గోలకొండపత్రికలో మహాసభ ఆలోచనలు జరుపుచున్నట్లుచదివి ఆనందించితిని. అది మొదలు మాలో కొందరు నవయువకులు ఉత్సాహపూరితులై మహాసభ ఎప్పుడుజరుపబడునోయనిఈవిషయమునయెవ్వరుముందుమరాగలరోయని కుతూహలముగానుండిరి. మాజాతిలో అవిద్య, సాంఘిక దురాచారములు, ఆర్థిక దుస్థితి చాలకలదు. ఐకమత్యము మొదలేసున్న. మాజాతిలోలేనికరకు లక్ష్మీకటాక్షము దినదినము ప్రబలుచున్నది. మాజాతిలో పుట్టిపెరిగి ఉన్నత ఉద్యోగముబొంది కీర్తి సంపాదించిన కీర్తిశేషులైన డాక్టరు మల్లన్న గారు ఒకరు. వారుగూడ మాదురదృష్టముననగ గతించినందున మాజాతికేగాక ఆంధ్రసంఘమునకు చాలలోటుగలిగెనని ఆంధ్రుడైనప్రతివాడుచింతిలకమానడు.మాజాతిలోయింకయెందరోపెద్దలుకలరుగాని "యెవరికివారేయమునాతీరే"అనునట్లుగా మాపైకరుణజూపువారెవరు? మాకులమువారిసంఖ్య మూడులక్షలవరకు గలదు. హైద్రాబాదులో యెన్నియో మహాసభలు జరుపబడెను. ఆంధ్రమహాసభలు, పద్మశాలీయమహాసభ, నాయిమహాసభ, ఆదిహిందువుల మహాసభ, మొన్న మొన్న మున్నూరుకాపు మహాసభజరిగెను. మేముఆంధ్రులమనుమాట మేము మరచినాము. ఆంధ్రుల్లకై పాటుపడి ప్రతిఆంధ్రుని ఉన్నతికి తెచ్చుటకు ఒకకంకణముగట్టిన శ్రీయుతసురవరముప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు మాడపాటి హనుమంతరావుగార్లు మమ్ముల బొత్తిగామరచినారు. లేనిచోవారు గోలకొండపత్రికలో మావారు మహాసభచేయబూనుటవిని యెవ్వరివద్దనైనపోయి మా సుఖదుఃఖములను కనుగొనిరా? మా విషయమై యేదైన తెలిపికొనిరా! ఆంధ్రమహాసభలోనైన స్థానమునకు ఆహ్వానమంపిరా? మాపట్టి హైద్రాబాదులో చాలవరకు ఓయ్యపుదుకాణములు. బహుశః మాడపాటి హనుమంతరావు పంతులుగారికి సెలకువారిభోజనమునకుపంపుసామగ్రి మావారిదుకాణములనుండియే యుండవచ్చును. వారైన మావారికి యెప్పుడైన తెలిపియుండిరా? ఇవియన్నియు మాజాతిదురదృష్టమనవచ్చునుగాని, ఒకరిననుటవలన లాభమేమి! మా ఆర్థికదుస్థితి చెప్పనలవిగాదు. లేబరర్ అనువారము మేము. ఏబజారులోజూచినను మావారే. మాజాతిఅభివృద్ధికిరావలెనన్న మాజాతీయపెద్దలు ముఖ్యముగా నవయువకులు నడుముగట్టుకొని ముందుఅడుగువేసిరేని మాలోనున్న సాంఘిక దురాచారములు, అవిద్య, ఆర్థికదుస్థితియు పుమాయగలవని ఘంటాపథముగా చెప్పగలను. కావున కులపెద్దలకు నవయువకులకు మరియు ఆంధ్రనాయకులకు, యివియన్నియు మాలోనుండి తొలగించుటకు మహాసభ అవసరమని నొక్కి చెప్పుచున్నాను.

ఇట్లు

కురవజాతి సేవకుడు.

నిజాంరాష్ట్రమునకు ప్రత్యేకనాటక కళాపరిషత్తు

౧౩౪౪ ఫ. అజూర్ ౨౦ వ తేది గురువారం గోలకొండపత్రికయందు నిజాంరాష్ట్రమునకు ప్రత్యేకముగా నాటకకళాపరిషత్తు అవసరమని యొకవ్యాసము ప్రకటించి యుంటిమి. గడచిన డిసెంబరు ౧౩, ౧౪, ౧౫ తేదీలలో ఖమ్మంమెట్టునందు జరిగిన తృతీయాంధ్రసభవారు యీవిషయముల చర్చించుట కవకాశము గలుగజేయలేకపోయిరి. నిజాంరాష్ట్రములోగానకళానైపుణ్యముగల నటనటీమణులున్నారు. వారెవరు? ఎక్కడనున్నారని నిర్ధారణంగా తెలియుటలేదు. కళారాధకులు సర్వులు ఏకమై ఒక్కచోట కలిసి నాటకసంఘములకుగల కష్టనష్టముల విమర్శించుకొని వలయుసౌకర్యముల సేకరించుకొనగల్గుటకిట్టిపరిషత్ ఎంతయోప్రయోజనకారియగును.

ఈఅవకాశమును ముందుజరుగబోవు ఘనతవహించిన నిజాంప్రభువుగారి రజితోత్సవసందర్భమున కొన్ని గొప్పనాటకముల నేర్పాటుచేసి యీపరిషత్సభల.జరిపి బాగుగా ఉపయోగించుకొనిన సముచితముగానుండును.

కావున నిజాంరాష్ట్రములోని నాటకకళాభిమానులెల్లరు రజితోత్సవావకాశమును వ్యర్థపోనీయక పరిషత్తుజరుపుటకు ప్రయత్నించెదరని నమ్ముచున్నాను.

సాధ్యమైనంతత్వరలో మహారాజాబహదూరువారి దర్శనముచేసి యీసభల సందర్భము విశదముగా మాట్లాడదలచినాను. చెన్నపురి ఆంధ్రనాటక కళాపరిషత్తు కార్యనిర్వాహక వర్గమునందు సభ్యులగు హైదరాబాదు త్రూపుబజారులోనున్న డాక్టరు కే. శివరామకృష్ణయ్యగారు దీనియెడల శ్రద్ధతీసికొనగలరని నమ్ముచున్నాను.

ఇందు

కొత్తపల్లి లక్ష్మయ్య సెంత


వేటపాలెం,నవియు, ఈ

శ్రీగోవిందరాయ సురభినాట్యమండలి

3—9— తొలగించవలె

——— గ్న పత్రిక

ముపారిని వేడి



రజతోత్సవ యత్నములు

అప్పుడే ౧౦౦౦ చందా
ఆదాయములో దశకమిచ్చుకొనుటకు అంగీకారము
(స్వకీయ విలేఖరి)

సిరిసిల్ల: ౨౧.౧౧.౪౮:

౧౯.౧౧.౪౮ న. తేదిని సాయంకాలయము ౫ గంటలనుండి ౭ గంటల వరకు ప్రభువుగారి రజతోత్సవపు యేర్పాట్ల కొరకు కరీంనగరం జిల్లా తాలూకాదారు అలి జనాబు మౌల్వీ శేఖు యావరలీ ఖాన్ బహద్దరు గారి యధ్యక్షతతో ప్రచండసభ జరిగినది. సభలో ప్రభుత్వోద్యోగులందరును, పుర ప్రముఖులందరును. అబ్కారీ హైద్రాబాజు కొరకు యిచటికి విచ్చేసిన తాలూకా ప్రముఖులును పాల్గొనిరి. సభకు సామాన్య ప్రజలును చాలమంది వచ్చియుండిరి. సుమారు రెండువేల జనముతో సభాస్థలము క్రిక్కిరిసి యుండెను.

ఆరంభమున తహసీలుదారు అలి జనాబు మౌల్వీ సయ్యదు అహమదలీగారి ప్రతి పాదనపైనను ఈ తాలూకా మున్సిఫుగారగు మ. రా. రా. శ్రీ పండిత వామదేవ పవారు బి. ఎ., బి. ఎల్. గారి సమర్థనపైనను సభికుల కరతాళధ్వనుల మధ్య తాలుకాదారుగారు అగ్రాసనాధిపత్యము వహించిరి. పిమ్మట మున్సఫు గారు ఉర్దూలోను, శ్రీయుత కొడిమేల భూమయ్యగారు తెలుగులోను ప్రియమైన ప్రభువుగారి గుణగణముల నగ్గడించుచు, ప్రభువుగారి పరిపాలనలో జరిగిన యభివృద్ధులను వివరించుచు విపులముగా నుపన్యసించిరి. ప్రజానురంజకముగాను శాంతి యుతముగాను సమదృష్టి సమన్వితముగాను యిరువదైదు సంవత్సరములు పరిపాలనము జరిగినందుకు మన సంతోషమును తెలియుచు రజతోత్సవ జ్ఞాపకార్థము ప్రజోపయోగ కరములగు కట్టడములను చిరస్థాయిగా నుండునట్లు నిర్మింపజేసి ప్రభుభక్తిని ప్రకటించవలయునని సభికులను కోరిరి.

అనంతరము అధ్యక్షులు ఉపన్యసించుచు యీ యిరువదైదు సంవత్సరములలో జరిగిన పంపాలనాభివృద్ధిని సభికుల మనస్సులకు నాటునట్లు చక్కగా వివరించిరి. ఈ రజతోత్సవ సమయమున విరాళముల నిచ్చి నీ చల్లని ప్రభువు యెడ భక్తిని ప్రకటించవలయునని చెప్పిరి.

సభికులలోనుండి వేములవాడ సర్ దేశాయిగారి ఏజంటు శ్రీయుత పోల్సాని వెంకటరామరావుగారు వేములవాడ సర్ దేశాయిగారి పక్షమున సిరిసిల్లలో నొక మార్కెటు కట్టించుటకగు వ్యయము (౩౦౦౦) మూడువేల రూపాయల నిచ్చుటకు ప్రకటించిరి.

శ్రీయుత వేంకటరావు సర్ దేశాయిగారు వసుమువార్ల పక్షమున నూరు రూపాయిల వసుముకు (౧౦) పది రూపాయిల చొప్పున విరాళముల నిచ్చుట కామోదమును దెల్పిరి.

వతన్దారుల తరపున శ్రీయుత రాధాకిషన్ రావు, అనంతారాం గారు (వకీలు, వతన్దారు) నూరు రూపాయిల కుస్తీలుకు ౧౦ రూపాయిల చొప్పున నిచ్చుటకు ప్రకటించిరి.

శ్రీయుత యిరుసల్ల వెంకన్న శ్రేష్ఠిగారు (సిరిసిల్ల) ఎనిమిది వందలరూపాయిలు వెచ్చించి సిరిసిల్లలో నొక ధర్మశాలను నిర్మించుటను సంతోషముతో ప్రకటించిరి.

ఈ సమయమున సిరిసిల్లలో కట్టించ వలచుకొనిన నాలుగు కమానులలో రెండుకమానుల నిర్మాణము జేయించుటకు సిరిసిల్ల న్యాయవాద సంఘపక్షమున శ్రీయుత కొడిమేల భూమయ్య వకీలుగారు ప్రకటించిరి.


మిగత రెండు కమానులలో నొక దానిని శ్రీయుత చెన్నాడి రామగోపాల్ రావుగారును, మూకదానిని శ్రీయుత చెన్నాడికిషన్ రావుగారును కట్టించుటకు ఒప్పుకొనిరి.

రజతోత్సవమునకై విరాళములను ప్రోగుజేయుటకును, రజతోత్సవ సంబంధ కార్యంబులను నిర్వహించుటకును ఒక కమిటీ నేర్పాటు జేయుటకు తీర్మానించ నైనది. అంతటితో సభ ముగింపబడెను.

కొలది దినములలోనే కమిటీ యేర్పడగలదని తెలియుచున్నది.

యోగ సాధనలో రోగ చికిచ్ఛ

(ఒక విలేఖరి)



హనుమకొండ:

సుమారు ౪,౫, నెలల క్రింద ఈయూరికి డాక్టరు జి. లలితా ప్రసాదరావుగారు వచ్చినారు. ఎటువంటి రోగము ఉన్నను వీరు యోగ సాధనవల్ల అత్యద్భుతముగా చికిత్స చేయుచున్నారు. క్షయ, ఉబ్బసము, నంజు, మొదలగు రోగములకు కూడా చికిత్స చేయుచున్నారు. వీరి సన్నిధానమునకు బీదలు, పెద్ద పెద్ద కుటుంబములవారు దేశముఖ్ మక్తేదార్లు కూడా వచ్చి చికిత్సచేయించు కొనుచున్నారు. మందులు లేకయే రోగములు నివారణ యగుచున్నవి. వీరు యిక్కడ ఎంతకాలము ఉందురో తెలియదు.

౭ ఏండ్ల నుండి శ్రీకృష్ణ సేవకు సెలవులేదు

నెలవియ్యకున్నను ఆశమాత్రము చూపినారు
అదేమంటే! ముందుకంటే ముందుకు!

భువనగిరి:

పూర్వము నుండి ఈ భువనగిరియందు శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున గ్రామములో సేవదీయుట వాడుక యుందుండెను. ఇజాజతు లేనిది సేవలు మొదలగు భగవత్కార్యములు చేయగూడదను గష్తీ పుట్టినప్పటినుండి ఈ గ్రామమునందు సేవలు ఆపివేయబడెను. ౭ ఏండ్ల క్రిందట సేవ ఇజాజతు కొరకు దరుకాస్తు లిచ్చి విఫల మనోరథులైరి. గడచిన రెండు సంవత్సరములనుండి తహసీల్ లోపల, దువ్వంలోపల అవ్వల్ కచేరీలోపల దరుకాస్తులు పెట్టి ఆనేకములైన తంటాలుపడి తుదకు నిరుడు విఫల మనోరథులైరి. అపుడు అవ్వల్ సా॥ గారు ముందు సంవత్సరమునకు మీకు ఇజాజతు దొరకగలదు, నేను శిఫారసు చేయుదును అని చెప్పిరి. ఈ సంవత్సరమైన సేవకు ఇజాజతు దొరుకునేమోయని ప్రజలందరు కొండంత యాశతో నుండిరి. అవ్వల్ సా॥ గారితో నిరుటినుండి కార్రవాయి జరుగుచున్నదని మొరబెట్టుకొనిరి. తుదకు నిరుటివలెనే ఈ యేడుగూడ నిరాశతో మానుకొన వలసినవారైరి. ధనవంతులైన సాహుకారులు విద్యావంతులైన వకీళ్లు కలిసి రెండేండ్లనుండి శ్రమపడుచున్నను ఇజాజతు దొరుకుటలేదు. హిందువుల మత హక్కులగురించి ఇజాజతు తీసుకొని అన్నియు చేసుకొనవచ్చును అని వినియుంటిమి. కాని ఇజాజతులు దొరుకుట యెంత కష్టమైన పనియో దీనినుండి తేటపడుచున్నది.

భజన మందిరముల దుర్గతి

ఇచ్చటనున్న నాలుగైదు భజన మందిరములలోనుండి ఇజాజతు లేనిది భజన చేయగూడదు అను పోలీసువారి నిర్బంధముల కాగి లేక ఒకటి రెండు వెనుకపట్టు పట్టినవి. మిగత మూడు అనగా (౧) ఓంకార భజనమందిరము, (౨) శ్రీ విఠల్ భజన మందిరము, (౩) గురువార భజన మందిరము (గంజు)—ఈమూడును ఏటికి యెదురీదినట్లు చాల కష్టము మీద సాగుచునే యున్నవి. అందు గురువార భజనసమాజము గంజులో నున్నది. గాన ధనవంతులైన సాహుకారుల పట్టుగలిగి బచ్చు రామయ్యగారి నాయకత్వమున, శేట్ రాంభయాల్, గా॥ క్రిష్ణయ్యగారి సహాయ సంపత్తితో గొప్ప వకీలును పెట్టి యెంతో పైరవీ చేయగా దువ్వం తాలూకాదార్ సా॥ ఇజాజతు దొరికెను. అపుడున్న అమీన్ సా॥గారు గూడ ఆటంకపరచలేదు. ఇప్పుడువచ్చిన అమీన్ సా॥గారు దువ్వం సా॥గారిచ్చిన ఇజాజతును గూడ లెక్కగొనక భజన మందిరము వారితో ముచ్చలకాలను తలబుచేసిరట. మందిర సభ్యులను చాలాన్ చేయుదుమని బెదిరించిరట. ముందింక యేమిజరుగునో భగవంతుని కెరుక!

విశేష

నిజాం రాష్ట్రాంధ్ర మహాసభా

ప్రయత్నములు

కేంద్ర సంఘమువారి అంగీకారము

(స్వ. వి.)

చతుర్థాంధ్ర మహాసభను సిరిసిల్లలో జరుపుటకు కేంద్రసంఘమువారి యంగీకారము వచ్చినది.

౧౮-౧౧-౪౪ ఫ. తేదీన రాత్రి ౭ గంటలప్పుడు ఉపసంఘము సమావేశమై ౩౦-౧౧-౪౪ ఫ. నాడు ఆహ్వాన సంఘమును స్థాపించుటకు తీర్మానించినది. ఈ జిల్లాలోని ఆంధ్ర ప్రముఖులను ఆహ్వానించుటకు నిశ్చయింపబడినది.

ఈ సమయమున అబ్కారీ స్వరాజు లగుచుండుటచేత నీ తాలూకా ముఖ్యులందరును సిరిసిల్లకు వచ్చి యున్నారు. ఈ సదవకాశమును పోగొట్టుకొనక వారిని పై సమావేశమునకు ఆహ్వానించియు వ్యక్తిపరముగాను వారికి సభా విషయ మెరుకపరచి శ్రద్ధాభిమానములు కలుగజేసిరి. ప్రముఖ మహాశయులందరును ఉత్సాహమును గన్పరచి సాధ్యమైనంత సహాయము జేయుటకు వాగ్దానములు గావించిరి.

ఈ జిల్లాలోని యితర తాలూకా వారికి ఆహ్వానలేఖలు పంపబడినవని తెలియుచున్నది. పని చాల చురుకుగా జరుగుచున్నది. ఇచటి న్యాయవాద మహాశయుల ఉత్సాహాభిమానములు, పట్టుదల ప్రశంసనీయముగా నున్నవి.

కవితా శాఖకు జటప్రోలు మహారాణిగారి సహాయము

స్నేహలతా కవితాసంఘ కార్యదర్శిగా దీక్రింది విషయముల దెల్పినారు:—

జటప్రోలు సంస్థానమున రామ సుబ్బారాయుడుగారిచే స్థాపింపబడిన స్నేహలతా కవితాసంఘమును శ్రీ శ్రీ మహారాణీ వేంకట రత్నమాంబగారు ప్రోత్సహించుటచే సంఘ సభ్యులెల్లరును శ్రీవారియెడ కృతజ్ఞతను జూపుచున్నారు. ఇటీవల సంఘాభివృద్ధికై శ్రీ మహారాణీగారు మతికొంత ప్రోత్సాహ మిచ్చుటకై, "కవితాశాఖ" యను సంస్థకుగూడ ప్రతిమాసమును వేతనమొకటి కల్పించినందులకు శ్రీవారి మహోదార దాతృత్వమును, మాతృ భాషాభిమానమును సంశ్లాఘ్యమని వేఱుగ జెప్పవలయునా? మొత్తముపైన కవితా వ్యాసంగమునకుగాను, కవితా సంఘమునుండి వెలువడుచున్నదై జయంతి పత్రికకుగాను, సంవత్సరమునకు రెండువందల రూపాయల వఱకు అనుగ్రహించి "సంస్థాన కవితా శాఖ"ను పోషించుచున్న శ్రీవారి భాషాభిమానము వర్ణనాతీతము.

ఆర్యసమాజ వార్తలు

("వైదికాదర్శ" పత్రిక నుండి,

బీదరు జిల్లాలోని నెల్లంగ (తాలూకా స్థలము) యందలి ఆర్యసమాజ మందిరము బీదరు జిల్లా అవ్వలు తాలుకుదారుగారు పడగొట్టించి నేలమట్టము చేసినందునకు రాష్ట్రములోనివి, బయటివి అన్ని ఆర్యసమాజములు తమ ఆక్షేపణమును తెల్పుచు, ఈ విషయమున తాలుకుదారునుగురించి కఠినచర్య గైకొన వలసినదని మ. ఘ. వ. నిజాము ప్రభుత్వమువారి కోరినవి.

"పర్లి" ఆర్య సమాజము

ఈ సమాజమువారు పై విషయమునుగూర్చి (అనగా నెల్లంగ ఆర్యసమాజమును పడగొట్టి, దాని ఆస్తిని జప్తుచేసికొనినందునకు) ఆక్షేపించిరి. ప్రభుత్వమువారి సర్వమత సహిష్ణుతా భావముపైని పై దురంతము నాకర్షించి, జప్తుచేయబడిన ఆస్తి వెంటనే వాపసు చేయవలసినదనియు, ఆర్యసమాజ మందిరము మరల కట్టించి ఇయ్యవలసినదనియు తీర్మానము చేసిరి,

"గుల్బర్గా" ఆర్యసమాజము

శ్రావణీ ఉత్సవము ఇచ్చట వైభవముగా జరుపబడినది. ఈ సందర్భమున పండిత నరేంద్రజీ (వైదిక ప్రచారకుడు) వచ్చి ఏడు దినములవరకు వేదములను గురించి కీర్తనము సల్పుచుండిరి. వెలకొలది జనులువచ్చి లాభము పొందుచుండిరి.

"ముదుహోలు" ఆర్యసమాజము

ఇచ్చట వేద సప్తాహము, పండిత ఈశ్వరజీ కవిరాజుగారి అనుగ్రహము వలన, జయప్రదముగా జరిగినది.

౨౧ ఆగస్టు ౧౯౩౫ నాడు జన్మాష్టమీ యుత్సవము ఆర్య సంప్రదాయము ననుసరించి యజ్ఞముద్వారా నెరవేర్చ బడినది. రాత్రి ౭ నుండి ౯ వరకు పండిత జీగారి ఉపన్యాసము "శ్రీకృష్ణ జన్మ"ను గూర్చి జరిగినది.

౨౫ నాడు సమాజాధ్యక్షుడగు గురుబసప్పగారి భవనమున యజ్ఞము జరిగినది. భార్యాభర్త లీ కర్మను సక్రమముగా జరిపిరి.

చతుర్వేదముల భాషాంతరము

నాల్గు వేదములను వివిధ భాషలలోనికి భాషాంతరీకరించుటకై శ్రీయుత శివచంద్రజీ యను వర్తక శిఖామణి సంయుక్త ప్రాంతముల ఆర్య ప్రతినిధి సంఘమునకు ౧౫ వేల రూపాయలు దానమిచ్చిరి. ఈ ఘనకార్యము త్వరలో ఆరంభము కావలయునని దాత ఏర్పాటు చేసెను. ప్రస్తుతము, హిందీ, ఉర్దూ, సంస్కృతము, ఆరబీ, ఈ నాల్గు భాషలలో ప్రకటింపబడునని ఈ సంఘముయొక్క పత్రిక "ఆర్యమిత్ర" వలన తెలియుచున్నది. దీని కొరకొక ప్రత్యేక ఉపసంఘము నిర్ణయించబడినది. ఇందులో విఖ్యాత వైదిక ప్రచారకుడగు శ్రీయుత రామచంద్రజీ (ఢిల్లీవాసి) కూడ చేరియున్నారు.

"వేదము ఈశ్వరీయ జ్ఞానము"

ఈ విషయమునుగూర్చి ఇంగ్లీషు భాషలో నొక పుస్తకమును సంయుక్త ప్రాంతముల ఆర్యప్రతినిధి సభవారు ఏర్పాటుచేసిరి ఈ కార్యమునకై వేయి రూపాయల బహుమానము ఉత్తమ గ్రంథము వ్రాసినవారికి ఇయ్యబడును. సేటు రామగోపాలుగారు దయచేసిన విరాళ ద్రవ్యమునుండి దీని కగు వ్యయముల భరించవలయునని ప్రతినిధి సభవారు ఇటీవల తీర్మానించిరి.

"నెల్లంగ వ్యవహారము"

"నెల్లంగ"లో ఆర్యసమాజ మందిరమును తాలుకుదారు పడగొట్టించిన విషయమున ఆర్యసమాజికులు చేసికొనిన మొఱను ప్రభుత్వమువారు ఆలకించలేదనియు, ఇట్లు ఉపేక్ష వహించుట, క్రమము కాదనియు, మహమ్మదీయుల మసీదును కూలగొట్టిన యెడల వారి భావము లెట్లుండునో, ఊహించినచో హిందువుల భావములు ఈ దురంతమువలన నెంత బాధితములైనవో తెలిసికొన వచ్చుననియు, ఈ విషయమున వెంటనే శ్రద్ధవహించి హిందూప్రజలకు కలిగిన మనస్తాపముల తొలగించవలయుననియు, వైదికాదర్శ పత్రిక (౨౫—౧౧—౪౪) ప్రభుత్వమువారిని వేడికొనుచున్నవి.

సత్యాలమ్మకు జంతుబలి

(స్వ. విలేఖరి)

నారాయణపేట; ౨౪-౯-౩౫:

హైద్రాబాదు నగరమునుండి జీవరక్షాజ్ఞాన ప్రచారకమండలి ముగ్గురు భజనికులును, ముగ్గురు ప్రచారకులును, మండలి లారీపై నేడుసాయంత్రము ౬ గంటలకునారాయణపేటకేతెంచినారు. ఇచ్చట పశువులకు అంటువ్యాధులు తగిలి మరణించుచున్నవని క. నారాయణ రెడ్డిగారు తెలుపుటచే వచ్చిరి. పశువ్యాధులు శాంతించుటకు గాను గ్రామస్థులు సత్యాలమ్మకు జీవబలి నిచ్చుటకు ప్రయత్నించు చున్నారు. మండలివారు తామసపూజలను వర్జింపుడనియును, సాత్వికపూజల జేయుడనియు బోధింతురు. రేపు ఉదయము నగర సంకీర్తనము జేతురు.

ఋష్యశృంగుని ఆహ్వానము

మంత్రాలచే వర్షము కురిపించుటకు చందాల వసూలు

(స్వ. వి.)

బ్రాహ్మణపల్లి నివాసుడును, అగ్రహారికుడునగు లోకాభిరామయ్యగారు వైరాగ్యప్రాశస్త్యకింద కొన్ని గ్రామములకువెళ్లి ఋష్యశృంగమహాముని యజ్ఞము చేయవలయుననియు, ఆయజ్ఞము చేసినచో ఆమహర్షి దొంగను మనపోలీసువారు పట్టుకొనిపోయి అధికారివద్ద నిలువబెట్టినట్లుపట్టుకొనివచ్చి మనచెరువులో వదలువనియు, వెంటనేమన చెరువు గిర్రున నిండుననియు ప్రబోధించిరట. కాలువలకు నీరురాక కొన్నాళ్లు, వచ్చినతరువాత మిట్టలకెక్కక, పల్లపుభూములకుడచ్చుచున్నను, చాలీచాలనినీరగుటవలన, నానా అవస్థలుపడుచున్న, స్థావర రైతుసోదరులువెంటనే ఈమాటనూంచుటందాలిచ్చిరట.

సుమారు నూర్వరుపదలరూపాయల ప్రోగుచేసుకొని చెర్లోప్రవేశించిరట. హోమగుండాలు చేయించిరట. వంటశాలలువేయించిరట. వసతిస్థలములు ఏర్పరచిరట. మంత్రోచ్ఛరణ ఆరంభించిరట. బ్రాహ్మణులకుమాత్రము పుష్టిష్టాన్నము ఒకటిరెండుకోజులుగడచింది. మఘకార్తి ప్రవేశించింది. మబ్బు లెప్పుడు రావటమారంభించినవి. అదిగో, అదిగో, ఋష్యశృంగమహాముని బయలుదేరినాడు. మేఘుడువస్తున్నాడు. వెయ్యండి అజ్యంవెయ్యండి, అన్నారు. హోమములో పోశాడునెయ్యి మంట ఆకసముదాకనీనది. (ఋత్విక్ ప్రాంతమునసేతీకరువు చేశాడు) హోమపుదెబ్బు అయినది. ఇంతటితో సమాప్తి చెందినది. యజ్ఞముపూర్తి యయ్యేవరకు ఒట్టులుకడి కేలంతిపెద్దజిల్లుపడినది. మేఘుడక్కడనిలిచిపోయినాడు; మంత్రాలలోపమా! చందాలలోపమా! దేమో!

గణపత్యుత్సవము శాంతముగా జరుగుట

నిజాంరాష్ట్రమునందలి జిల్లాలందు గణపత్యుత్సవము శాంతముగాజరిగెనని జిల్లాలవార్తలవలన తెలియుచున్నది.



మ. ఘ. వ. ప్రభువుగారు అలీగడ్ విశ్వ విద్యాలయపు ఛాన్సెలరగుట

మ. ఘ. వ. ప్రభువుగారు అలీగడ్ విశ్వవిద్యాలయమునకు ఛాన్సెలరుగా ఎన్నుకొనబడిరి. ప్రభువుగా రంగీకరించిరి. ఈ పదవిపైన నింతకు పూర్వము భూపాల సంస్థానపు నవాబుగారుండిరి.

అలిగడ్ విశ్వవిద్యాలయము మహమ్మదీయుల విద్యాభివృద్ధి కొరకు ఏర్పడిన యూనివర్సిటీ. దీనికి లక్షలకొలది ద్రవ్యము మన సంస్థానమునుండి యియ్యబడుచున్నది. ప్రతి సంవత్సరము వేలకొలది వార్షిక విరాళములు మనము యిచ్చుచున్నాము. దీని మూలమున ఇండియాలో మహమ్మదీయులకు విజ్ఞాన బలము అద్భుతముగా కలుగుచున్నది. దీనికిని మన ఉస్మానియా విశ్వ విద్యాలయమునకు ఎక్కువ భేదము లేదు. అది ఇంగ్లీషులో నున్నది. మనది ఉర్దూలో

ఇట్టిదానికి మన ప్రభువుగారు ఛాన్సెలరగుటకు సర్వ విధముల యోగ్యులు; వారి మనోరథముకూడ ఇట్టి సంస్థ అభివృద్ధి కావలయుననియే.

క్రొత్త మాస పత్రిక

మదర్సా నిజామియాయొక్క అధికారులు "అల్ నిజామియా" అను మాసపత్రికను ప్రకటించుటకై అధికారులనుండి అనుజ్ఞ కోరినారు.

గనుల శాసనపు సెలెక్టు కమిటీ

గనుల శాసనపు సెలెక్టు కమిటీ గత బుధవారమునాడు సమావేశమైనపుడు నవాబ్ ఫకర్ యార్ జంగు బహదర్ గారును, నవాబ్ జీవన్ యార్ జంగు బహదర్ గారును, రాజా బహదర్ జస్టిస్ విశ్వేశ్వర నాథ్ గారును సభకు హాజరైరి.

గోడకూలి మీద పడుట

(స్వ. వి.)

ఈ సెప్టంబరు ౭ వ తేది శనివారము నాడు ఉదయము సికింద్రాబాదులో న్యాకచోట గోడ కట్టుచుండు నపుడు అది కూలుటచే ఒకరు చచ్చిరి, యిరువురు గాయపడిరి. అందరును బైటికి తీయబడిరి. పోలీసువారు పంచునామా చేసికొనిరి.

కొన్ని తెలుసుకొనదగిన అంకెలు

ఈక్రింది విశేషములు ఎదాజెనుమారి శాఖనుండి ప్రకటనశాఖవారిద్వారా చేరనవి:—

1935 జూలైలో మన నిజాంరాష్ట్రమందు 61848 గోనులసిప్పు పెట్టెలున్ను, 9371 టన్నుల సిమెంటున్ను, 1561557—4 పౌండ్లదారమున్ను, 3695553 గజములకొలతయు, 815955—5 పౌండ్ల 319 3/4 జొన్నులబరువున్ను గల గుడ్డలున్ను తయారయ్యెను. తయారైనగుడ్డల విలువ రూ. 537505—13—9 లు.

లీగ్ క్రికెటు టూర్నమెంటు

జిల్లా పోలీసులు రెసిడెన్సీని ఓడించుట

ఆగస్టు ౩౦ వ తేది జిల్లా పోలీసుల గ్రౌండులో రెసిడెన్సీ క్లబ్బుకును, జిల్లా పోలీసు క్లబ్బుకును జరిగిన క్రికెట్ పోటీ ఫైనలులో రెసిడెన్సీవారు ౬౪ పరుగులు, పోలీసువారు ౧౬౧ పరుగులు చేసిరి. ఇటీవల కొలది కాలమునుండి రెసిడెన్సీ క్లబ్బుకు అపజయమే సంభవించుచున్నది.

ఆగస్టు ౩౦ వ తేదినాడు నైజాం కాలేజి క్రికెటు క్లబ్బువారు సికింద్రాబాదు యూనియను క్లబ్బువారితో క్రికెటుపోటీ ఆ యూనియనువారి గ్రౌండులోనే జరిపిరి. ఈపోటీలో నైజాం కాలేజి ౭౦ పరుగులతో గెలిచెను. మొదట మధ్యాహ్న భోజనమునకు ముందు సికింద్రాబాదువారే బాగా ఆడిరి. కాని సాయంకాలమునకు నైజాం కాలేజి వారిది పైచేయి అయ్యెను.

రాజకీయ మంత్రిగారి బీదరు దౌరా

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వము వారి రాజకీయ శాఖా మంత్రియగు మెహిదీ యార్ జంగు గారు పోయిన ఆగస్టు 23వ తేదినాడు బీదరుకు పోయిరి. అక్కడి స్థానికాధికారులును సర్కారీ ఉన్నత పాఠశాలాధికారులును వారికి స్వాగతమిచ్చిరి. అవ్వల్ తాలూక్దారు గారు మంత్రిగారికి అందరిని పరిచయము చేసిరి. ఆ మధ్యాహ్నము పైజెప్పిన పాఠశాలలో ఆటల పోటీలు జరిగెను. తర్వాత మెహిదీయార్ జంగు గారి గౌరవార్థము అల్పాహారపు విందు చేయబడెను. మరునాడు రాజకీయ మంత్రి ఉన్నత పాఠశాలను, మిషన్ వారి స్కూలును చూచిరి, సాయంకాలము ఆఫీసర్ల క్లబ్బులో వారికొర గొప్ప విందు జరిగెను. మెహిదియార్ జంగుగారు పాఠశాల స్థితి బాగున్నదని మెచ్చుకొనిరి. తుదకు నిజాం ప్రభువుగారి ఆయురారోగ్యములను కోరు వచనములతోను ఫొటోగ్రాపు తీసికొనుటతోను కార్యక్రమము ముగిసెను.

ఇంటర్ హైస్కూల్ ఫుట్ బాల్ టూర్నీ

ఆగస్టు 29 తేదినాడు జాగీర్దార్ కాలేజికిని చాదర్ ఘాట్ హైస్కూల్ "బి" టీముకున్ను ఫుట్బాల్ పోటీలో జాగీర్దార్ కాలేజి గెలిచెను.

ఉస్మానియా కాలేజి హిందూహాస్టలులో గత బుధవారమునాడు మధ్యాహ్నము నాగపూరునుండివచ్చిన యస్. కే. బిహారి, యం. ఏ., బి.యస్ సి. గారు "సాంఘికజీవితము" నుగూర్చి ఉపన్యాసమొసంగిరి. ప్రొ॥ ఫిషర్ టి. వీరభద్రుడు, యం. ఏ. యల్. టి. గారు అధ్యక్షత వహించిరి.

క్వెట్టా భూకంపనిధికి సమర్పణ

రాజాబహాదర్ వెంకటరామారెడ్డి, ఓ. బి. ఇ. గారి అజ్ఞపై జి. రఘునాథ్ మల్, గోశకోశాధిపతి గత బుధవారమునాడు వైస్రాయి గారికి రూ1000 లను క్వెట్టా భూకంప నిధికి గాను పంపించిరి. ఇది 12వ కిస్తీ. దీనితోకలిసి యింతవరకు రూ 19000 లు చెల్లించ బడినవి.

పూనా మహిళా విశ్వ విద్యాలయమునకు చెందిన మిస్ బలూతాయి ఖాన్, బి. ఏ. గారు గత బుధవారము నాడు మధ్యాహ్నము వేళ ఉస్మానియా కళాశాలలోని హిందూ హాస్టలులో పూనా మహిళా విశ్వ విద్యాలయమును గూర్చి ఉపన్యసించెను. ఆమె ఆ విశ్వవిద్యాలయ మెట్లు పుట్టినదియు, యిప్పుడా విద్యాలయ మందలి వివిధశాఖ లేమేమి చేయుచున్నదియు చెప్పెను.

గుండంలో పడుట

ఆగస్టు 28 వ తేది యం. కోటేశ్వరరావు గారు సన్మాన్ సాగరుగుండములో స్నానమునకై దిగి కాలుజారి లోతుకుబోయి మునిగిపోవుచు సహాయమునకై అరచెను. అప్పుడు అక్కడికి 25 గజముల దూరములో యీదుచున్న మనోహర్ సింగు అనునతడు వచ్చి ఆయనను సంరక్షించెను. ఇతడు ఉస్మానియా కళాశాల మనూడ్రియూపులోని రోవర్ స్కౌటు.

—నిజాం రాష్ట్రమందు ధరలు—

గతవారం మహాశేవరు మొదటి పక్షములో నిజాం రాష్ట్రమందు నగరములోను, వివిధ జిల్లాలలోను ధాన్యాదుల ధర లెట్లుండెనో క్రింది పట్టిక వలన తెలియనగును. హాలీ రూపాయ ౧ కి ఎన్ని శేర్లు, చటాకులు ఉండెనో తెలుపబడినవి.

జిల్లాలు	మొరటు రకపు బియ్యము	మొదటి రకపు వడ్లు	రెండవ రకపు వడ్లు	గోధుమలు	జొన్నలు	సజ్జలు	రాగులు	మొక్క జొన్నలు	ఉలవలు	ఉప్పు
హైదరాబాదు నగరము	9– 0	...	...	9– 0	11– 0	12– 0	...	...	10– 8	9– 0
వరంగల్లు	8– 1	16– 0	17–14	7– 8	13– 0	12– 0	...	14– 0	9– 2	9– 2
కరీంనగరు	7–15	14–10	15– 9	8– 3	11– 8	...	...	11–12	10–15	9– 1
ఆదిలాబాదు	7–13	15–9	17– 9	9–14	13– 9	...	...	10– 8	11– 4	8– 0
మెదకు	7– 2	15– 8	18– 0	9–14	11– 8	10– 0	16– 0	9– 0	10– 9	3–12
నిజామాబాదు	9– 4	15–13	17– 6	10–12	13– 9	...	...	...	11– 4	8–14
మహబూబునగరు	7–10	15–12	17– 8	6–15	11–12	10–15	13– 0	...	8–11	8– 3
నల్గొండ	7– 8	16– 5	16–13	6–15	12–12	11–14	...	10– 0	9– 2	9– 7
ఔరంగాబాదు	7– 3	...	...	12– 2	15–14	13– 6	...	16– 0	13– 2	9– 1
బీడు	6– 5	...	16– 0	11– 3	18– 9	15– 2	...	...	13– 5	8–12
నాందేడు	6– 8	14– 8	16– 4	11– 6	14– 0	11– 0	...	...	11–13	9– 0
పర్భణి	7– 0	...	16–12	11– 6	16– 5	10– 5	...	...	12–14	9– 7
గుల్బర్గా	5–15	...	14–11	7–12	13– 2	13–15	12– 0	...	8–12	8–10
ఉస్మానాబాదు	7– 2	...	...	12– 2	16– 3	14–13	...	...	13– 8	9– 5
రాయచూరు	5–14	12– 8	14– 0	6–12	10–10	10– 6	...	...	7– 3	8– [illegible]
బీదరు	6–12	...	12– 0	12–10	13–10	14– 3	...	...	11–13	[illegible]

భగవద్గీత బోధించు తత్వము

ఖురాను బోధలతో పోలిక

సర్ అమీన్ జంగ్ గారి అధ్యక్షతన

డాక్టర్ ఖలీఫా అబ్దుల్ హాకీంగారిఉపన్యాసము

"నా చిన్నతనములో నాకు ఊహ యేర్పడినది మొదలుకొని యిప్పటివరకు—నాకిప్పుడు ౭౦ యేండ్ల వయస్సు—భగవంతుడు ఒకడేననియు, అతడు సర్వ ప్రపంచమునకును నిలయుడని యు నా నమ్మకము."

అని నవాబ్ సర్ అమీన్ జంగు బహదూర్ సి. ఇ. ఐ. సి. యస్. ఐ., యమ్ యల్. ఫ్. ఆర్. ఎ. యస్., గారు గత బుధవారము సాయంకాలము హైద్రాబాద్ ందు బాగ్ గాస్లీలో యువజన కాయస్థ (యంగ్ మెన్స్ కాయస్థయూనియన్) వారి యాన్యమున జరుపబడిన కృష్ణజన్మాష్టమి సందర్భమున ఉపన్యాససభకు అధ్యక్షత వహించి ఉపన్యాసము చేయుచు చెప్పిరి. ...ఈసభ రాజావెస్సింగ్ రాజ్ బహదర్ గారిదేవిడిలో జరిగెను. ఈసభయొక్క విశేషమేమన ...కి ముసల్మానులు పలువురు వచ్చి ...టమునను, నిజాం ప్రభువవర్యులని పూలమాలలు వేసిన తర్వాత, ...జ్ గారును, భీషన్ సింగ్ గారు స్తుతించు శ్లోకములను చదివిరి. ...న్ జంగ్ గారు తమ అధ్యక్షో... పన్యాసమున ...క వ్యక్తులుగను ...స్తాము, పా...రూమతేను మతములన్నియు ఒక్క...శాఖలేనని చెప్పిరి. "...రు అన్ని మతముల మూల ...న తర్వాత వారికే కనుపించి

నదేమనగా ఆయా గ్రంథములు భిన్నకాలములలో, భిన్నసాంఘిక పరిస్థితులలో రచింపబడినవైనను అవి బోధించు సందేశము ఒకటే. మతములన్నింటియొక్క మూలోద్దేశ్య మొకటియే. అదియే తన మార్గమునుండి మానవులను మరలించి సన్మార్గమున బెట్టుట. అధర్మము ప్రబలి ధర్మమునకు గ్లానిక లిగినపుడు భగవంతుడు యీభూమిపై అవతరించుచుండునని భగవద్గీతలో నేగాక యితరమతివేదములలోను గలదు. ఏది సన్మార్గము, ఎవరు భగవదవతారము అను విషయములలో భేదము గలదు. ఎందుకనగా ఆయాకాలముల ప్రకారము మనుష్యుని అభిప్రాయములును ఆలోచనలును మారుచుండును. కాని యెటువంటి పరిస్థితులలోగూడ మతముయొక్క ఉద్దేశ్యము మారదు. భగవంతుని అవతారమును బైబిలులో క్రీస్తుఅనియు, ఇస్లాము లో రసూలు అనియు అందురు. వివిధమతములందు సమానముగ కనబడు యింకొక యంశమేమన ప్రతి భగవదవతార పురుషుడును తన తర్వాత సకల భూమిపైన ధర్మవ్యవస్థకు భంగమేర్పడినచో, దానికి మరల మంచిమార్గమునకు దెచ్చుటకు యితర అవతారములు రాగలవు అని చెప్పియున్నాడు. మోజెస్, బుద్ధుడు, క్రీస్తు, మహమ్మదు పైగంబరు—వీరందరును యిట్లే వక్కాణించియున్నారు. కృష్ణుడు భగవద్గీతలో తనను యెవరెవరు వారివారికి దోచినట్లు ఆరాధించవచ్చుననియు, భక్తి యున్న చాలుననియు చెప్పియున్నాడు. ఇట్లు అమీన్ జంగ్ గారు తమ యుపన్యాసము ముగించి అబ్దుల్ హాకీం గారిని ఉపన్యసింపగోరిరి.

డాక్టరు హాకీంగారు తమ ఉపన్యాసమును ప్రారంభించుచు భగవద్గీత చాల గంభీరమైనదనియు, సామాన్య మానవుని బుద్ధికి అందరానిదని భయము కలుగుననియు చెప్పిరి. గీత చదువుటవలన ఆనందమేగాక సన్మార్గము లభించును. ఆత్మజ్ఞానము సర్వభూతదయయు నేర్పడును. గీతకుక్కయెడలను అవుయెడల నుగూడ సమబుద్ధిని బోధించును. గీతయందు మానవునియందలి ఆత్మతత్వము జన్మమొదలుకొని మరణము వరకును వర్ణించబడినది. భిన్న భిన్న పదార్థములందును ఆత్మ ఒకటియేయని గీతయేగాక ఖురానుకూడ బోధించుచున్నది. అధి భూతమును, అధి జ్ఞానమును, అధి దైవమును గూర్చి జెప్పుచు డాక్టర్ హాకీంగారు ఆకలియెక్కువకు కొలది మనుష్యుని కష్టములును యెక్కువగుచుండుననిరి. కాబట్టి ఆశాపాశములను త్రెంచినపుడే మనస్సుకు నిర్వాణము లభించును. గీత నిష్కామకర్మను బోధించుచున్నది. ఇస్లాంమతమందు ముఫీద్ అని వ్యవహరింతురు. అనగా మనము మంచిగుణములను అలవరచుకొన్నందుకు ఫలమేమి యని యడుగక అది విధియని తలచి అట్లుచేయవలెను. సన్మార్గము నవలంబించువాడు తన సోదరుడు తప్పుత్రోవపట్టునప్పుడు కోపావేశవశుడు కాకూడదు. యజ్ఞమనగా భక్తితో దేనినైనను భగవంతుని కర్పించుట. అట్టి యజ్ఞములన్నిటిలోను శ్రేష్ఠతమైనది ఆత్మయజ్ఞము. అనగా కామాదిసకల అరిషడ్వర్గములను ఆత్మయను అగ్నిలో దహింపజేయుట. గీత బోధించిన మరియొకటేమన స్వధర్మరక్షణము పరధర్మమెప్పటికిని భయావహము.

తుదకు డాక్టర్ హాకీంగారు ప్రతివాడును తన మతముయొక్క వాస్తవతత్వమును గ్రహించినచో యిండియాలో కవిన్నతెగలును రక్తపాతములగునట్లు కలహించుటయే సంభవించియుండదనిరి.

డాక్టర్ గారు భగవద్గీతలో ప్రతిశ్లోకమును ఉర్దూలో పద్యరూపమున తర్జుమా చేసియున్నారు. ఆగ్రంథమునుండి వారు ఉపన్యాసాంతమున కొన్ని పద్యములను చదివిరి. సర్ అమీన్ జంగ్ గారుసభనుపసంహరించుచు డాక్టర్ హాకీంగారు వ్రాసిన పుస్తకమును త్వరలో ప్రకటించగోరిరి.

శాసన సభ

2 ఆబాన్ 1344 ఫ. నాడు బరిఖభాజాను చిత్తుపత్రమును గూర్చి ఆలోచించుట కొరకు ఒకసభ జరిగెను. ఇందులో సభ్యులుగ నవాబు ఫఖురు యార్ జంగు బహాదురుగారు, నవాబు జీవన్ యారుజంగు బహదురుగారు, నవాబు ఆగాయార్ జంగు బహాదురుగారు, నవాబుహోషయారుజంగు బహాదురుగార్లు ఉండిరి.

రాకపోకలు

2 ఆబాన్ నాడు నవాబు సాలార్ జంగు బహాదురుగారును మరియు నవాబు ఖైస్ యార్ జంగు బహాదురు గారును బొంబాయి నుండి హైద్రాబాదు వచ్చిరి.

హరిజనులకు ఉపాధ్యాయుడు గావలయును

హైద్రాబాదు గ్రామమునుండి సుమారు ముప్పదిమైళ్ళపై నుండు పోచంపల్లి యను గ్రామమునందలి హరిజన విద్యార్థుల కొరకు ఉపాధ్యాయుడు గావలయును. దరఖాస్తులు క్రింది అడ్రెసుపై పంపవలయును.

రావి. నారాయణరెడ్డి,
హరిజన సేవక సంఘాధ్యక్షుడు,
హరిజన హాస్టల్;
మొజంజాహి రోడు
హైద్రాబాదు (దక్కన్)

సర్కారువారి ఋణము

ఆర్థికశాఖ ప్రకటన 10 మెహరు 1344 జరీదావలన ఒకకోటి రూపాయలకన్న ఎక్కువ ఋణము తీసికొనబడదని స్పష్టము చేయబడియుండెను. దరఖాస్తులు గైకొనుట గత శనివారము 10 గం.లకు ప్రారంభమైనది 10 గం. ల 10 నిముషములవరకు కోటి రూపాయల కొరకు ఇవ్వబడిన దరఖాస్తులు ముట్టినవి. ఇందువలన ఇంతకు ఎక్కువ దరఖాస్తులు తీసుకొనలేదు. కాని నిరాశ కలుగకుండుటకై యీ ఆర్థికశాఖ ప్రకటన చేరువరకు లేక టెలిఫోను ద్వారా తెలియు వరకు దరఖాస్తులు గ్రహించబడును.



గోలకొండ పత్రిక

యువ సం॥ భాద్రపద శు॥ ౧౧

సోమవారము

ప్రభుత్వమువారి ఋణము

ఇరువదిరువదవయైదు రోజుల క్రిందట మన ప్రభుత్వము యొక్క ఆర్థికశాఖవారు ప్రకటించిన ఋణమునకు దరఖాస్తులు గైకొనుట మొన్నటి శనివారము నాడు ఉదయము ౧౦ గంటలకు ప్రారంభమై ౧౦ నిమిషములలో వచ్చిన దరఖాస్తులే కోటి రూపాయలను మించిపోయినవి. కాబట్టి అటుపైని దరఖాస్తుల స్వీకరించుట మానివేయబడెను.

ఈ ప్రకారముగా ప్రారంభించిన పదినిమిషములలోగా కోరినదానికంటె యెక్కువ ఋణము మనప్రభుత్వమువారికి సమకూరుటయన నర్థమేమి? దీని యొక్క ముఖ్యమైన అర్థము మన ప్రభుత్వమువారి ఆర్థికపటుత్వమందు ఋణదాతలకు గట్టివిశ్వాసమున్నదనియే. మన దేశపరిస్థితులను జూచినచో దీనికి యేర్పరచిన వడ్డీకి (నూటికి సంవత్సరమునకు ౩½ వంతున) ఋణదాతల దరఖాస్తులు ఆకర్షింపబడుట నిజముగా మన ప్రభుత్వమువారికి గొప్పజయమే. సాధారణముగా వివిధ ప్రభుత్వములు ఋణములు చేయునప్పుడు వారు దానికెంతయో ప్రచారము, ప్రకటన చేయవలసియుండును. ఋణదాతలకు యెన్నెన్నియో ఆకర్షణలు జూపవలసియుండును. కాని యిప్పటి మన ప్రభుత్వమువారి ఋణమునకు అట్టి సహాకారులేమియు యెక్కువ లేకయే యింత జయము కల్గుటయన ప్రభుత్వమువారి ఆర్థికపటుత్వమందు ఋణదాతలకు సంపూర్ణవిశ్వాసము (Credit) ఉండుటయే గాక, యిటీవల ఆర్థికదుస్థితివలన పరిశ్రమలు నష్టగిల్లుటచే ధనవంతుల ధనమునకు తగిన నమ్మకమైన పెట్టుబడియేమియు చిక్కక వారు వేచియుండుటయు కూడ నొక కారణమై యుండును.

తుదకు పేర్కొనదగినది ప్రభుత్వ ఆర్థికశాఖయందు ఋణశాఖను నిర్వహించుచున్న సి. బి. తారాపూర్వాలా, సహాయ కార్యదర్శిగారి నేర్పును, ఈఋణముల వసూలు పని అప్పగించబడిన సెంట్రల్ బ్యాంక్, రఘునాథ్మల్ బ్యాంకుల పలుకుబడియుకూడ కొంతవరకు ప్రస్తుత ఋణము యొక్క జయమునకు కారణములే.

చతుర్థ నిజాంరాష్ట్రాంధ్ర మహాసభ ఆహ్వానసంఘ స్థాపనము

(స్వకీయ లేఖరి)

సిరిసిల్ల: ౧—౧—౪౫ఫ:—

నిన్న ౩౦—౧౧—౪౪ ఫ. తేదీన సాయంకాలము ౪ గంటల సమయమున యీజిల్లా ఆంధ్రాభిమానులందరు శ్రీనారాయణాంధ్ర భాషానిలయ మందిరములో సమావేశమైరి. ఈ సమావేశమునకు యీతాలూకాలోని పలువురు మహాశయులు విచ్చేసిరి. కరీంనగరం తాలూకానుండియు, జగిత్యాల తాలూకానుండియు ఆంధ్ర మహాజనులు వచ్చియుండిరి. ఈతాలూకాలో ముఖ్యులని పేర్కొనదగిన వారందరు ను [ఒకరిద్దరుతప్ప] వచ్చియుండిరి. సమావేశములో సుమారు వందమంది పాల్గొనియుండిరి. దీనినిబట్టిచూడ తాలూకాలోక ఉపసంఘమువారి శ్రమవృథా పోలేదనియు, వారియాహ్వానముల సాదరముగ గ్రహించి ఆంధ్రాభిమాన ప్రేరితులైసమావేశమునకు వచ్చినవారని తెల్లమగుచున్నది. అప్పుడటనున్న వారందరి ముఖవికాసములు వర్ణనాతీతముగా నుండెను. అందరి మొగముల పైనఆనందరేఖ ముద్రితమై యుండెను. తాము పూనుకొనిన కార్యము యొక్క ప్రాముఖ్యతను గ్రహించి తాముట్టి ముఖ్యదేశహిత కార్యము జేయనున్నందుకు సంతోషాతిశయమున నుప్పొంగిపోవుచుండిరి. సమావేశములో నానందోత్సాహ కళ వెల్లివిరియుచుండెను.

శ్రీప్రదసంఘ ప్రధాన కులగురు సాం. వెంకటేశ్వరరావుగారి దైవప్రార్థనతో కార్యక్రమము ప్రారంభమైనది. కేంద్రసంఘముతో జరిగినను తర్ప్రత్యుత్తరములు చదివి వినిపింపబడినపిదప ఆహ్వానసంఘము స్థాపితమైనది. కార్యనిర్వాహకవర్గము యొక్క ఎన్నికలు జరిగినవి. శ్రీయుత వేమనగోపాలరావుగారు, సెక్రెటరీ, వకీలు, సంఘాధ్యక్షులుగా, శ్రీయుత కోడి మేలభూమయ్యవకీలుగారుప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి. ముగ్గురు ఉపాధ్యక్షులును, నలుగురు సంయుక్త కార్యదర్శులును, ౧౫ గురు ఆధికారేతర సభ్యులును ఎన్నుకొనబడిరి.

ఇంకకొన్ని తీర్మానములు జేసినపిదప శ్రీయుత సింగిరెడ్డి లింగారెడ్డిగారి [వెమిలకొండ] కృతజ్ఞతా వందనములతో సమావేశము సుమారు ౬ గంటలకు ముగింపబడినది.

సభికులు ప్రకటించిన కార్యోత్సాహము యని ర్వాచ్యము. వారు కనబరచిన యభిమానము నిరూపమానము. వారు జూపినపట్టుదల, శ్రద్ధ అద్వితీయముగా నుండెను.

ఈసందర్భమున ప్రత్యేకముగా పేర్కొనదగినవిషయమేమన సిద్దిపేట తాలూకాలోని రాఘవాపురము కాపురస్థులగు శ్రీయుతులు, పురుషోత్తమలింగారావు, రామారావు, హనుమంతరావుగార్లు, ఆహ్వానింప బడకున్నను, సమావేశము జరుగుచున్న సంగతి సెట్లో తెలుసుకొని శ్రద్ధాభిమానములతో విచ్చేసి, సభికుల ప్రోత్సహించుట ఎంతయు ముదావహవిషయము. పరమేశ్వరుడు వీరికున్న సద్బుద్ధినే మన యాంధ్రులందరికిని ప్రసాదించుగాక!

ఉస్మానియా విశ్వవిద్యాలయపు ప్రొ వైస్ ఛాన్సలర్

౧ అక్టోబరునుండి వైస్ ఛాన్సలర్ గారగు డాక్టర్ ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొవైస్ ఛాన్సలర్ గారగు డాక్టర్ ... జి ... తుదివారములో యూరపునుండి హైదరాబాదు రాగలరు. వీరు ఇంగ్లీషు నేర్పు ఉపాధ్యాయుల నుయేర్చుకొనుటకును మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులను ఇంగ్లిస్తాను విశ్వవిద్యాలయమువారు ఒప్పుకొనునట్లు చేయుటకై యత్నించుటకును సెలవుపైన ఇంగ్లండు వెళ్ళియుండిరి.

శాసనసభలో పత్రికా ప్రతినిధులకు ప్రవేశము

పత్రికా ప్రతినిధులు పలుసారులు నొక్కి నొక్కి కోరియుండుటచే మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారు వారలను శాసనసభా సమావేశములందు హాజరై అక్కడ జరుగు కార్యక్రమమును నివేదించుటకు అనుమతిని కొన్ని షరతులతో యిచ్చుటకు నిశ్చయించిరి. అషరతులిపుడు అందరికిని తెలియుటకై ప్రకటన శాఖ ద్వారా ప్రకటింపబడినవి.

౧. శాసనసభా నిబంధనలలో ౫౨ వ దఫా ననుసరించి శాసన సభలో ప్రవేశమునకు అనుమతి కోరుచు దరఖాస్తు యివ్వబడిన తర్వాత పత్రికా ప్రతినిధులు రాసియబడుదురు. వారిని గానిచ్చుట పూర్తిగా శాసన సభాధ్యక్షుని యిష్టము. ఆ అధ్యక్షునికి తగినంత కారణము న్నదని తోచినచో వారు సదరు అనుమతిని యివ్వవచ్చును, యివ్వక పోవచ్చును, మరియు సమావేశము జరుగుచున్నపుడే యిచ్చియున్న అనుమతిని కూడ రద్దు చేయవచ్చును.

౨. శాసనసభా నిబంధనల ప్రకారము పత్రికా ప్రతినిధులనగా మ. ఘ. వ. నిజాం రాష్ట్రములోగాని, బ్రిటిషు యిండియాలోగాని మరియే యితర సంస్థానములోగాని రిజిష్టరు చేయబడిన వార్తాపత్రికల యొక్కయు, వార్తలను సంపాదించి యిచ్చు యేజన్సీలయొక్కయు ప్రతినిధులని అర్థము. పత్రికా ప్రతినిధులు అధ్యక్షులవారికి పైకొన్న లక్షణములను కలిగియున్న వారని నమ్మకము కలిగించిన నేగాని వారికి అనుమతి యివ్వబడదు. అట్టి అనుమతి వార్తాపత్రికలవారికిను, న్యూస్ యేజన్సీల వారికిను యివ్వబడును గాబట్టి ప్రతినిధియు అధ్యక్షునికి పత్రికా ప్రతినిధుల తమ పత్రికల పేరగాని, న్యూస్ యేజన్సీల పేరగాని యివ్వబడిన అనుమతి పత్రముల మూలించి నమ్మకము కలిగించిన నేగాని వారు సమావేశమునకు రానీయబడరు.

౩. పై మొదటి పేరాలో చెప్పబడిన దానిని గ్రహించి శాసన సభా కార్యక్రమమును పత్రికలకు తెలియజేయుటకుగాను అనుమతి ఒక సంవత్సర కాలమునకు మించకుండ యివ్వబడమును. అట్లు యిచ్చిన తర్వాత అధ్యక్షుడు దానిని మరల అంతేకాలమునకు యిచ్చు చుండవచ్చును.

౪. ఏపత్రికా ప్రతినిధి శాసనసభా కార్యక్రమమును గూర్చి తప్పునివేదిక యిచ్చినట్లుగాని, శాసన సభకు అవమానకరములగు వార్తలిచ్చినట్లుగాని లేక శాసనసభలో జరుగు చర్చలను తన పక్షపాతమునకు తగినట్లు కొన్నిటిని వదలి కొన్నిటిని వ్రాసి పంపించినట్లుగాని అధ్యక్షునకు నమ్మకము గలిగినచో సెలవు యివ్వబడిన అనుమతి మరల యీపసు తీసుకొనబడవచ్చును.

౫. సమావేశములో సభికులలో ప్రకటించనవి రహస్య విషయములను చర్చించుచున్నచో అధ్యక్షుడు పత్రికా ప్రతినిధులను శాసన సభా స్థానమునుండి వెళ్ళిపొమ్మన వచ్చును. ఈ షరతుల కొప్పుకొన్నచో శాసన సభలకు ప్రవేశము కోరువారు శాసన సభా కార్యదర్శికి దరఖాస్తు నివ్వుకొన వచ్చును.

సికింద్రాబాదులో ౧౪౪ దఫాను తీసివేయుట

మతసంబంధ కలహముల వలన సికింద్రాబాదులో ౧౪౪ దఫా ౧౫ దినముల వరకు వాడిరి. ౨ అక్టోబరు నాడు ఆదఫాను తీసివేసిరి.

క్రొత్త చెరువు

పూర్ణానది దగ్గర ఒక చెరువు కట్టుటకు కొలత తీసుకొన మొదలిడినారు.

రాయలసీమవారికి ఆంధ్రరాష్ట్రముపద్దు

ఆంధ్ర విశ్వవిద్యాలయము నిరుపయోగము

ద్వితీయ రాయలసీమ సభలో ఆహ్వాన సంఘాధ్యక్షుని ఉపన్యాసము

కడప: సెప్టెంబరు

"రాయలసీమ వారందరును ఆంధ్రరాష్ట్ర వినుఖులనే నామ్మకము. జిల్లాబోర్డులు, మునిసిపలు సంఘములు ఆంధ్రరాష్ట్రము వలదని పెక్కుసారులు తెలిపిరి. ఆంధ్రరాష్ట్ర ప్రచారమునకు మన ఉత్తర సర్కారులవారు మన రాయలసీమవారిలో ఏకొలదిమందినో తమప్రచారమునకు చేర్చవలసి యుందురు. అంతేకాక మరి రాయలసీమవారు ఆంధ్రరాష్ట్రమునకు మరలిపోవుటలేదు. ఉత్తర సర్కారులవారు ప్రత్యేకముగ ఆంధ్రరాష్ట్రమును నిర్మించుచున్న రాయలసీమవారి కట్టికోరికయు మాత్రములేదు. కాని ... రాజ జాతీయతకు భంగకరముగ భాషా ప్రదేశ రాష్ట్రముగ విభజించుచో రాయలసీమ ప్రసహించదు. భాషా ప్రయుక్త భావన అయా తెగల ఆపోహములు జాతీయతకు అంతరములగును. (ఆంధ్రరాష్ట్ర) నిర్మాణముచే (ఆంధ్రరాష్ట్ర)ము కోరెడివారి సంపన్నవారికి ఉద్యోగములు లభించువచ్చును. ఈ ఉద్యోగవ్య ... జాంగిక మను సిద్ధిచేయును. ... ప్రత్యే ... నిర్మాణమువలన ... మేమియు ...

ఆంధ్ర విశ్వవిద్యాలయ

"తెలుగుభాష ... ఆంధ్ర విశ్వవిద్యాలయము ... చేసిరి. ప్రత్యేక ... యము వలన తెలుగుభా ... యభివృద్ధి ... విశ్వవిద్యాలయము ... నుని ప్రభుత్వమువారు ... సాధించలేరు. అందుకనే ... విశ్వవిద్యాలయము ప్రభుత్వము కోర్కిరి. నేటికి విశ్వవిద్యాలయము పెక్కు పక్షములాయెను. చేతుల మద్రాసువిశ్వవిద్యాలయముకన్నను లయము. చిన్నవకలు. అంతకంటె లేదు. ... ఖర్చుభారమే. ... ఎన్నికలను ... కృషిసల్పుట ... కొరకు ... విశ్వవిద్యాలయము ... ఉత్సాహముకూడ ఆంధ్ర ... లేదు. ఆంధ్ర విశ్వవిద్యాలయము ... నము. సాధించిన లాభము లేదు. ఏమియులాభము లేనప్పుడు రాయలసీమ ... లోనున్న మద్రాసు విశ్వవిద్యాలయమునకే చేరును" అని ఈ నెల ౫ వ తేదీన కడపలో జరిగిన ద్వితీయ రాయలసీమ సభలో ఆహ్వాన సంఘాధ్యక్షులగు సి. ... నరసింహారెడ్డిగారు తమ ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసమున చెప్పిరి.

... ఉ ... రిణి.

జిరు ౧—౯—౦

క ... ప్ర
విచారిం ...
... మరియు ఆయుర్వేదశాస్త్రి
(రాజాసక్కన్)
పాయిట్ డ్ కో
రాజా ... దు (దక్కన్)
మైన ...

పండిత జవహరలాలుగారు జర్మనీ వెళ్లుట

కరాచీ; సెప్టెంబరు ౯;

పండిత జవహరలాలుగారు ఆస్ట్రియా అను విమానములో అలహాబాదునుండి బయలుదేరిరి. ఆ విమానము దారిలో ఢిల్లీలో నాగి నిన్నరాత్రి జోధ్పూరు వచ్చినది. నిన్నరాత్రి ౪౫ గంటలకు జోధ్పూరునుండి బయలుదేరి నేడు ఉదయము 8 గం. 20 ని.కు యిచట ద్రిగురోడు విమాన స్థానమున దిగినది. జమ్షదు మెహతా, డాక్టరు చోయితరాం మున్నగు కాంగ్రెసు నాయకు లందరును పెక్కు వేలమంది పౌరులును విమాన శాలవద్ద వేచియుండిరి. జవహరలాలుగారు దిగి రాగానే వారి మెడలో పూలదండలను వేసి, మనః పూర్వకముగా స్వాగత మొసగిరి. తరు వాత వారందరును రైలు హాలునకు వెళ్ళిరి. అ చట జవహరలాలుగారు ప్రాతఃకాల భోజన ము చేసిరి.

జవహరలాలుగారు అలహాబాదు నుండి వి మానములో బయలుదేరిన పిమ్మట కరాచీకి వచ్చులోగా శ్రీమతి కమలా నెహ్రూగారి స్థితి చాల ప్రమాదకరముగా నున్నది అను తంతి వార్తయును, తరువాత వెంటనే రావలెను అను తంతివార్తయును జవహరలాలుగారికి చేరి నవి. ఇట్టి ఆందోళన కరములగు తంతివార్తలు వచ్చినను జవహరలాలుగారు చాల ధైర్యముగా నేయుండిరి. వచ్చినవారితో ఛలోక్తిగా సం భాషించిరి.

కరాచీనుండి బయలుదేరవలసిన యింపీరి యలు ఎర్వేసు కంపెనీవారి "హొంగిసు" అను విమానము నేడుపుదయమున 9 గం. 40 కు బ యలుదేరినది. జవహరలాలుగారు దీనిలో వెళ్ళిరి.

రాజకీయములను సంబంధించిన ప్రశ్నలకు జవహరలాలుగారు ప్రత్యుత్తరముల నియ్యలేదు. "నేను ఐరోపా ఖండమునందలి దేశము లలో సంచారము చేయగోరకను గాని రష్యాకు వెళ్ళను. నాకుమారె యిందిర మూడు నెలల లోనే జర్మను భాషలో బాగుగా మాటలాడ గలిగినది. ఆమె చదువు విషయమున నేను ఏర్పాటు చేయగోరెదను. జెయిలులో నేను ఆరోగ్యముగానే యుంటిని. 3/4 పౌనులు మాత్రమే తగ్గితిని. ఇపుడు 128 పౌనులు తూ గితిని. నన్ను గూర్చియు, నా భార్యనుగూర్చియు చాలల్ల ఆందోళన పడుచున్నది. నన్ను ఆకస్మి కముగా విడుదల చేసినందు కొంత చాల ఆశ్చర్యమును కల్గించినది." అని జవహరలా లుగారనిరి.

జవహరలాలుగారు ఖద్దరు మట్టిలాగును ధ రియించుకొనుటను తొడిగిరి.

సాఙ్గెనాగారి బెంగాలు డిటెన్యూల కష్టముల నివేదిక

తరువాత కాంగ్రెసు బెంగాలు ప్రభుత్వముపై దోషారోపణ

సిమ్లా: సెప్టెంబరు ౪:

కాంగ్రెసు డిటెన్యూకమిటీ సమావేశ కర్త యగు శ్రీ మోహనలాల్ సాఙ్గెనాగారు అ సెంబ్లి కాంగ్రెసు పార్టీవారికి సంజాయిషీ చెప్పుచు సిమ్లా సమావేశములో తాను డిటి న్యూల కష్టములను గూర్చి తెలుపుచు నివేదిక చేయజాలక పోయెనో వివరించుచున్నాడు.

బెంగాలులో కొన్ని జిల్లాలకు తన్నురాని వ్వకపోయిరనియు, బెంగాలు ప్రభుత్వమువారు సౌకర్యములను నిరాకరించిరనియు, జెయిళ్లలో తన ఉత్తరములను తెరచిచూచి తనకు కొన్నిం టిని పంపకపోయిరనియు చెప్పి కమిటీవారి వద్దకు చేరిన కొంతమంది ప్రశ్నలు తీయువారు కూడ ఇక్కట్లు చేయుచుండిరని ఆయన చెప్పుచున్నాడు.

టర్కీలో అరబ్బీకి ఉద్వాసన

టర్కీభాషకు ప్రాముఖ్యత

మదరాసు: సెప్టెంబరు ౬:—

అంగోరాలో ఇండియా హైకోర్టుయందు జడ్జిఅగు ఖాన్ సాహెబు ఇస్మాయిల్ సిద్దికీగారు నిన్నసాయంకాలము టర్కీలోని మార్పులను గూర్చియు మహమ్మదీయులకళాశాలయందిట్లు ఉప న్యసించిరి.

యూరపు సంగ్రామానంతరము టర్కీ ప్రజలు విద్యశాఖలలోను పేరును సంపాదిం చిరి.

న్యాయచట్టములను టర్కీప్రజలు అవలం బించిరి. స్త్రీలకుగూడ పురుషులతోటి సరిస మాన హక్కు నొసంగిరి. టర్కీస్త్రీలు ప్రస్తు తము పురుషులతోపాటు వివిధశాఖలయందుపని చే యుచుండిరి. ఆరుగురు స్త్రీలు మేజస్ట్రేటులుగా పనిచేయుచున్నారు. అంగోరాలో నలుగురు స్త్రీలు మేజస్ట్రేటులుగానుండిరి.

మసీదులలోకూడ మార్పుకలిగినది. టర్కీ జనులు "హాట్"వాడుచున్నారు. అరబిక్ మా నివేసి టర్కీభాషకే ప్రాముఖ్యమొసగిరి.

గాంధిగారి అధ్యక్షతన గుజరాతి సాహిత్య సభ

12 వ గుజరాతి సాహిత్య సభ అహమదా బాదులో క్రిస్టుమస్ సెలవులందు జరుగును. సభకు అధ్యక్షత వహింపవలెనని మహాత్ముని కోరిరి. గ్రామ పరిశ్రమల సందర్భమున తనకు తీరిక లేకుండా పనియున్నదని గాంధీగారు మొదట కోరికను నిరాకరించిరి. పండితులు పలువురు వీరిని బలవంత పెట్టినందున గాంధి గారు సభకు అధ్యక్షత వహించుటకు సమ్మతిం చిరి.

—

స్త్రీలకు ఓటింగుహక్కు నొసంగిరి. అంగోరా పురపాలక సంఘమున 11 మంది స్త్రీలు సభ్యరాండ్రుగానుండిరి.

ఈ మార్పులన్నీ ముస్తఫాకెమల్ మూలమున జరిగినవి. అందుచేతనే "అవతారము"గా పరి గణింపవచ్చును. ప్రస్తుతము టర్కీలో పాశ్చా త్య నాగరికత సమృద్ధిగా కన్పించుచున్నది. అంతమాత్రమున టర్కీప్రజలు క్రైస్తవులైనా రని భావింపకూడదు. మతములో మార్పులేదు. 100 సం॥ క్రితము మహమ్మదీయుల కెంతటి వి శ్వాసము గలదో ప్రస్తుతముగూడ అట్టి భక్తి గలదు."

—

గ్రామసమాచారములు

శంకరంపేట
స్కౌటు సంఘము

(విలేఖరి)

శంకరంపేట: 17—11—44ఫ

భారతభట సంఘము

కొంతకాలముక్రింద మాయూరిలో సర్కా[illegible] హెడ్మాష్టరుగా శ్రీమాన్ [illegible] చార్యులుగారు [illegible] వీరు బాదు స్కౌటుమాష్టర్ ట్రైనింగ్ ఫిజికల్ ట్రైనింగులను [illegible] నుత్తీర్ణులై [illegible] ములనుండియు స్కౌటుశాఖలను [illegible] ఏర్పాటుజేసినారు. [illegible] లలో దాదాపు 50 మంది పిల్లలను, [illegible] ముఖ్యులకు సహాయకుల [illegible] ప్రవేశపెట్టినారు. [illegible] ఉత్సాహముతో స్కౌటు [illegible] మన్నగివారిని [illegible] యంకాలము 4½ గంటలకు ఆచార్య [illegible] చేయించు డ్రిల్ వగైరా స్కౌటు [illegible] మెదక్ జిల్లా స్కౌటుకు [illegible] ఆకు క్రిబిటర్ (ఎం. ఏ. కొం[illegible] స్కౌటు[illegible] చాలా ప్రశం[illegible] సర్కారువారికలన సహాయమును [illegible] 10 రోజులక్రింద [illegible] బట్టలు [illegible] నుండి [illegible] చేయించెదమని ఆచార్యులవారియొక్కయు నితర [illegible]యొక్క పరిశ్రమచు చాలా [illegible]

గ్రంథాలయాభివృద్ధి

మాకిలో గ్రంథాలయమంచుకొన్న [illegible] గా మాగ్రామవాసులును గ్రంథాల[illegible] [illegible] అనంతరామశాస్త్రి [illegible] శ్రీ [illegible] గ్రంథాలయ భవనములో బ్రాహ్మ[illegible] సంస్కృత వ[illegible] పురాణ [illegible] చేసి [illegible] పురాణము [illegible] గ్రంథాలయము [illegible] [illegible] గ్రా

యాదగిరి గుట్ట

పోలీసు నిగరాని

శ్రీ బాలుని సొమ్ములు పోవుచుండుట

[ఒక యాత్రికుడు]

[illegible]

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వ పాలనలో యాదగిరి లక్ష్మీనృసింహస్వామి సేవచేసి నాగులు. గ్రహబాధ పీడితులు నిరోగులగుచు న్నారు. ఈకారణముచే ప్రతి దినము జనులు సుమారు 200 సంఖ్యవరకు స్వామివారి దర్శనము చేయుటకు వచ్చుచుందురు. స్వామివారి సేవ[illegible] నివాసముగా ఉండువారు సుమారు (300) జనులు గలరు. యాత్రికులు [illegible] ప్రతిసంవత్సరమునకన్న నీయేడు [illegible] విశుటకే తెంచుచున్నారు. 15 [illegible] పంచాయకునని [illegible] ఈపురాణపు చంద్రా[illegible] మునకు క్రొత్తపుస్తకములు తెప్పించవలయు [illegible] పై యున్నది.

హరికథలు

[illegible]నుండి హరిదాసు [illegible] శాస్త్రిగారు [illegible] సంస్కృత ములో మహారాష్ట్రములో ప్రవేశముగలవారు. [illegible] గ్రంథాలయ భవనము [illegible] చరిత్ర హ[illegible] చెప్పించిరి. [illegible] పద్మశాలీయులు 8 హరికథలు చెప్పించిరి.

శ్రీకృష్ణ జన్మోత్సవము

[illegible] శాస్త్రవేత్తలగు పెద్దపల్లి హనుమచ్ఛాస్త్రిగారు సకుటుంబసమేతులై మా గ్రామము మేతెంచియుండిరి. వీరు జన్మాష్టమి దినమున సాయంకాలము గ్రంథాలయ భవనమున అరటి [illegible] మంటపమునమర్చి కృష్ణ జన్మోత్సవము జరిపించిరి. గ్రామవాసులు చాలాజన మేతెంచియుండెను. సంస్కృత భాగవతములో శ్రీ కృష్ణావతార [illegible] పురాణమున్ను తరువాత శ్రీకృష్ణచారిత్రమును గూర్చి ఉపన్యాసమును జరిగెను. నాట [illegible] రాత్రి 2 ఘంటలను మగిసెను. తెల్లవారిన తరువాత హనుమచ్ఛాస్త్రిగారు వీడ్కొలుపబడి, బ్రాహ్మణులకు [illegible] గ్రంథాలయ భవనముననే చేసిరి.

—

తమతమ కోర్కెలు ఫలితమైనందులకు వేలరూప్యముల ద్రవ్యము వ్యయముచేసి సుందరముగా ఆకే పర్వతముపై ధర్మసత్రంబులపేర మిద్దెలు, మేడలు దాదాపు ౫౦—౬౦ కట్టించియున్నారు. ఇంకను నిర్మింప బోవుచున్నారు. గుట్టపై నీటికుళాయి లున్నవి. స్వామివారి ఆలయములో రాత్రి విజిలీదీపంబులు పెట్టబడును. ప్రతిదినము మూడువేళలందు పూజలు, భోగములున్ను జరుగుచుండును.

ఇచ్చట యిదివరలో మ.రా. బీ. హన్మంతరావుగారు కొన్ని అక్రమపనులు చేయుటవలన సర్కారువారు వారిని తొలగించి శ్రీ స్వామివారి ఆదాయ వ్యయములు, కార్యక్రమములు మొదలగు పనులను గురించి పంచాయతీదార్ల (కమేటీ)ని నియమించినారు. ప్రస్తుతము ఈ క్షేత్రమందు ౫—౬ మాసముల నుంచి పంచాయతీదార్ల అధికారానుసారమే కార్యములు జరుగుచున్నవి. పంచాయతీదార్ల పక్షమునుంచి ఉద్యోగులు దేర్పడినారు. ఇచ్చట ఇద్దరు పోలీసు ఒంట్రోలుల [కానిస్టేబిల్] కూడ నున్నారు. వీరలు స్వామివారి తీర్థప్రసాదములు వినియోగమగు వేళలందు దేవాలయమందు అల్లరిజరుగకుండుటకు యింతెజాం చేయుచుందురు. కేవలం వెళ్లే సమయములందుకూడ ఇదే మోస్తరు చేయుచుందురు. స్వామివారి పుష్కరిణిలో యాత్రికులు స్నానములు జేయుచుందురు. ఇచ్చట అల్లరిగా నుండును. కొన్నివేళలందు స్త్రీలపై బాలురపైనున్న వెండిబంగారము నగల దొంగతనమగుచుండును. కొన్ని సమయములందు కాళ్ళుజారి పెద్దలు, పిల్లలు పుష్కరిణిలోపడి ప్రాణములు గోల్పోవుదురు. ఈలాటివి జరుగకుండ ప్రత్యేకముగ పోలీసువారు నిగరాని జేయవలసిన అవసరముండును.

కమేటి నుంచి యేయే ఉద్యోగులను యేర్పాటుచేసినారో వారలలో అంతర్భేదము లుత్పత్తి జరదినము వృద్ధిదశలోనున్నవి. ఈకారణముచే యాత్రికులలో బీదజనులకు కొంచెము శ్రమ కలుగుచున్నది.

—

ఉద్యోగస్థుల పరిసన్నత

(విలేఖరి)

నాగులపాటి అన్నపరము

గ్రంథ నిలయము

ఆంధ్ర విద్యార్థి గ్రంథాలయమను పేర ఇచ్చట నొక చిన్న గ్రంథనిలయమును స్థాపించినారు. సుమారు ౧౦౦ పుస్తకములు కలవు. ఆంధ్ర వారపత్రిక, ఉర్దూ [illegible] మాత్రము వచ్చుచున్నవి. చందాలిచ్చువా రరుదు. గ్రంథాలయస్థాపనమై కొలదికాలమే యైనది.

కాలమాన స్థితి

ఈ ప్రాంతమున చెరువు కుంటలకు నీరు రాలేదు. చెరకు పైరులకు చాలినంత వర్షము లులేవు. కరువుగా నున్నది.

ఉద్యోగస్థుల జులుము

ఇది పూర్వముకంటె చాల తగ్గినది. ఇందుకు దయామయులగు ప్రభుత్వమువారు [illegible] ర్హులు.

ప్రచారము

ఈ ప్రాంతములో ఆంధ్రోద్యమ ప్రచారము కావలసి యున్నది. ప్రచారకులు [illegible] కాటము లేదు. పంపుట అవసరము.

"అభీర్"

గొల్లలుయాదవులా?

భావకవి రామమూర్తి [illegible]

ఇదివరలో గొల్లలనుగురించి మనువుగారి అభిప్రాయమేమో తెలుపుకొని యుంటిని. "యాదవం ధనం" అను చర్చయొక్క యథార్థము తెలిపియుంటిని. ఆరెండు వ్యాసముల వలన గొల్లలు యాదవులు కారనియు, పైగా శూద్రులేయనియు నిశ్చయమయ్యెను. పై నా వ్యాసములకు ఖండనము కాలేదు. అనగా నా ప్రతిపక్షులు నిమనౌనముచే అంగీకరించినారని నిశ్చయించిన అసమంజసము కానేరదు. గత వ్యాసములో అభీరశబ్దమే అహీర్ అనియు, ఈ అహీరు అనుపదము ఉత్తరహిందూస్థానమందంతటను గొల్లలకే ప్రయోగింప బడుచున్నదనియు తెలిపియుంటిని. ఇప్పు డీఅభీరశబ్దనిర్వచనము చేయుచున్నాను.

అభీరులు ప్రాచీనమునుండి ఆర్యావర్తమందుండినటుల నిదర్శనములు పెక్కువేలు కలవు. పౌరాణిక యుగములో వీరుండిరి. స్మృతికారుల కాలములో వీరుండిరి. అందుచేత కనీసము ౨౫౦౦ సంవత్సరములకు పైగా యీజాతి యుండినట్లు నిదర్శనములు కలవు. ఈ అభీరశబ్దమునుగురించి నిఘంటుకారుల అభిప్రాయమేమనగా—

రాజా రాధా కాంత దేవ విరచిత శబ్దకల్పద్రుమమందిట్లున్నది.

"అభీరః—అభమంతాత్ భియంరాతి – రా, దానే, అత ఇతికః– గోపః ఇత్యమరః, అహీర ఇతిభాషా. సచ బ్రాహ్మణాదంబష్ఠాయాంజాతిః, ఇతి మనుః— అనగా "గోప" అని అర్థము. దేశభాషలలో అహీర్ అనియందురు. ఇతడు బ్రాహ్మణునివలన అంబష్ఠస్త్రీయందు పుట్టినవాడు అని మనుప్రమాణము. అంబష్ఠుడనగా "బ్రాహ్మణా ద్వైశ్యకన్యాయా మంబష్ఠో నామ జాయతే" బ్రాహ్మణునివలన వైశ్యస్త్రీయందు పుట్టినవాడని యర్థము. అంబష్ఠ దనుపదము అందరికి తెలియును.

అభీరపల్లిః—గోపపల్లి, గోయాలాపాడా ఇతి భాషా అనగా గొల్లవాడ అనియర్థము.

అభీరీ—గోపపత్నీ-తత్పర్యాయః మహాశూద్రీ ఇత్యమరః. అహీర్నీ ఇతిభాషా.

అనగా గొల్లపడుచు. దీనికి పర్యాయపదము మహాశూద్రీ.హిందీలో దీనిని అహీర్నీ యందురు. ఇక్కడ మహాశూద్రీ శబ్దమును మంచుతుగా నర్థము చేసుకొనవలయును. సాధారణముగా మహచ్ఛబ్దము కొన్నిశబ్దముల ముందుగా ప్రయోగించిన విపరీతార్థమగును. ఎట్లన,

"శంఖే తైలే తథా మాంసే వైద్యే జ్యోతిషకే ద్విజే, యాత్రాయాం పథినిద్రాయాం మహచ్ఛబ్దో నదీయతే"

అను శాస్త్రప్రమాణముచే మహానిద్ర అన చావుమహాయాత్ర అనిన చావు అర్థము నిచ్చును. ఆదేవిధముగ మహాశూద్ర అనిన నీచుడను నర్థమిచ్చును. వైశబ్దకల్పద్రుమమందే

మహాశూద్రీ—అభీరీ. "మహాశూద్రీ ప్రతిషేధః ఇతి కాశికోక్త్యా అన్నారు,

అమరకారుడు గోపః, అభీర, వల్లవ అను శబ్దములను గొల్లకు పర్యాయపదములుగా చెప్పినాడు. అందు గోపశబ్దమునకు శబ్దకల్పద్రుమమందిట్లర్థమున్నది.

గోపః—గోజాతిం పాతి రక్షతీతి గోయాలా ఇతిభాషా. తస్యోత్పత్తిర్యథా—

మణిబంధ్యాం తంత్రవాయాత్ గోపజాతిస్సంభవః —పరాశరపద్ధతిః

వ్యాధాత్ శాకునికాత్ గోపాత్

కైవర్తాత్ మూలకాపచౌరాత్

వ్యాలగ్రాహాశ్చ కృష్ణే

న స్పృశేత్ వనచారిణః —మనుః

కావున ఈప్రమాణముల చేత గోపజాతి శంకరజాతియనియు, అటువిధ జాతియనియు తెలియుచున్నది.

ఇం[illegible] [illegible] మరొక నిరూపింతును.

—

తమ్ముడ్రగేస—"సంఘాయి"

రఘునాథ్ మల్ బ్యాంకర్

హైదరాబాదు—దక్కన్

స్థాపితము ౧౯౧౩

హెడ్ ఆఫీస్	శాఖ
గాడర్ ఘాట్	పత్తర్ గట్టీ
ఫోం. రు. ౨౨౧	తంతి నెం. రు. ౨౧౫

[illegible] యాక్సెస్ [illegible] కరస్పాండెంట్లు వీరెంటు.

స్థలాలు:—లండన్, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, ఆగ్రా, లక్నో, అలహాబాదు, పెషావర్, కాన్పూర్, బెంగుళూర్, కరాచీ.

పిర్యాదు స్థలములకువేరుగా డ్రాఫ్టు పంపబడును. ఇదిగాక యూరోపుదేశముల మొదలు డ్రాఫ్టు దొరుకగలవు.



ఇండియా దేశపు ప్రత్తులలో శ్రేష్ఠమైన రకములను „దువ్వట,, వలన నష్టమా?

ఇండియన్ సెంట్రల్ కాటన్ కమిటీ (యావద్భారత కేంద్రకార్పాస సంఘము) కి సంబంధించిన ప్రకటనాధికారి గారు యిట్లు తెల్పుచున్నారు:—

ప్రత్తినుండి మంచినూలువడకగల్గుటకై ప్రత్తి ఏకుదురు. ఇంతకాలమునుంచియీ ఏకుటపొడుగు పురిరకపు ప్రత్తిజాతులకు మాత్రమే జరుగుచున్నది. ఇక యిండియాలో నన్నెంతో యెంత శ్రేష్ఠమైన ప్రత్తికికూడ "ఏకుట" లేదు. బహుశా యిందుకు కారణము యిండియాదేశపు ప్రసిద్ధరకములలో తక్కినదేశముల ప్రత్తులలో కంటె తక్కువ పొడుగుగల పోగులు చాల అధికముగా ఉండునవియు, ఏకుటలో ఆపోగులన్నియు రాలిపోవుటచే నష్టము యెక్కువ అనియు, అంతఖర్చు పెట్టుకొని ఏకుటవలన యింతనష్టము సంభవించినతర్వాతకూడ తయారగు ప్రత్తినుండి ఆనష్టమును భర్తీచేయుటకైనను చాలినంతమంచిరకపునూలు రాదనియు — నమ్ముచుండుటయే. ఇండియా ప్రత్తులలో నుండు సన్నపోగులలో పొడుగైనవి యెంతభాగముండునో పొట్టివి యెంత భాగముండునో నమ్మకముగ కనుగొనుటకై యావద్భారత కేంద్రకార్పాస సంఘముయొక్క టెక్నలాజికల్ లాబొరేటరీలో డాక్టర్ నాజిర్ అహమద్ గారు పరిశోధనలనుగావించినారు. అందువలన తేలిన దేమనగా, యిండియాదేశపు ప్రత్తి యన్నింటిమాత్రాన అంటులో విదేశముల ప్రత్తులలో కంటె యెక్కువ భాగము పొట్టిపోగులు లేవు. అందువలనమంచి రకముల యిండియా ప్రత్తులను "ఏకుట" కూడదనుటకు తగినంత కారణము కనబడుట లేదు. ఏకుట వలన విడిపోవు పొట్టిపోగుల నన్నిటిని ఒకచోచేర్చి వాటిని తక్కువజాతి ప్రత్తులలో కలిపి మొరటునూలు వడకుటకు ఉపయోగించుకొనవచ్చును. మరియు యిట్లు ఏకుటవలన నూలు వడకు నప్పుడు మేలురకపునూలువచ్చుటయేగాక నలుసులు చేరియుండుట మొదలగు దుర్లక్షణములు ప్రత్తినుండి పోవును. ఈవిశేషములను తెలిసికొనుటకై యిపుడు కొన్ని నూలు యొక్క దువ్వుట ప్రయోగములను ఇండియాలో చేయనిపరిశోధనలు యావద్భారత కేంద్రకార్పాససంఘమువారి టెక్నలాజికల్ లాబొరేటరీలో చేయబడినవి. ఈదేశపు ప్రత్తులన్నిటిలోను శ్రేష్ఠములనితలచబడిన (౧) "పంజాబు A289F (౨) కాంబోడియా Co-1 (౩) సూరత్ 1627A-L-F (౪) "నంద్యాల 14" — అనునీనాలుగు ప్రత్తులతోను పరిశోధన చేయబడినది. ఆ పరిశోధనల ఫలితములు మూడు సెలల క్రింద అర్. పి. రిచర్డుసన్, యఫ్. టి. ఐ, డాక్టర్ నాజిర్ అహమ్మద్, (యం.యస్సి), పి. ఎచ్. డి. యఫ్. ఇన్సి ట్యి. గారలిద్దరును కలిసి రచించిన ఒక బులెటినులో వర్ణించబడియున్నవి. ఆబులెటినుపేరు "మంచిరకపు యిండియా ప్రత్తులను ఏకుట". ప్రతి పాఠ్యిగామికునకు అందలి విషయము తెలిసికొనుట చాలముఖ్యము కొబట్టి, వాటిని సర్వగ్రహముగ క్రింద విన రిం.చు.ను న్నాము:—

ఉండెను. అందరును అనుకొనునట్లు పైజెప్పిన నాలుగు ప్రత్తులలోను నూటికి ౩౦ వంతున "దువ్వనను" పోగులసరాసరి పొడుగు యేమియు అంతగొప్పగా హెచ్చలేదు. కాని ఒకపోగు చాలపొడుగుగా నుండుట యింకొకటి చాల పొట్టిగానుండుట యిట్టిదోషములు "దువ్వుట" వలన చాలవరకుతగ్గినవి. ఏకబడిన ప్రత్తికంటెను "దువ్వబడిన" ప్రత్తికొంచెముయెక్కువపొడుగుగానుండెనుకాని మొదటిదానిలోనుండునంత హెచ్చుతగ్గులు లేకుండెను. ఇక "దువ్విన" తరువాత విడిపోయిన తక్కువరకపు ప్రత్తిఏప్రత్తికిదువ్వట జరిగినదో ఆమొదటి ప్రత్తి కంటెను నూటికి ౧౫ వంతున పొట్టిగానుండెను. తక్కువరకపు ప్రత్తిలో ఒక్కొక్క అంగుళము పొడుగుగల పోగుయొక్క బరువు ప్రత్తిని ఏకినప్పుడు విడిపోవు తక్కువరకపు ప్రత్తిలోనిపోగు బరువుకు దాదాపు సమానముగానో లేక దానికంటెకొంచెము ఎక్కువగానో ఉండెను. ఈబరువుభేదము ప్రత్తిజాతిని బట్టిమారుచుండెను.

నూటికి 20 పాళ్లు చిన్నపోగులను ప్రత్తినుండి తీసివేయుటవలన పైజెప్పిన నాలుగు ప్రత్తులనుండియు తీయబడిననూలు చాల నాణ్యమైనదిగ నుండెను. అందువలన సాధారణముగా 30 కౌంట్లనూలు మాత్రమే తీయుటకు సాధ్యమైనదని తలచబడిన ప్రత్తిరకముల నుండి 50 కౌంట్లు, 60 కౌంట్లుగల నూలుకూడ తీయుటకు సాధ్యమయ్యెను. అంత నాణ్యమైన నూలువచ్చినను ఆనూలు అంతటను సమముగానుండుటయేగాక రింగుఫ్రేములో దాని త్రుంపులును అంతయెక్కువగాక చాలతక్కువగా నుండెను. మరియు నలుసులు మొదలైనవెత్తి చాలతగ్గినవి. పంజాబు—అమెరికను 589 F ప్రత్తిలో నలుసులు మొదలైనవి చాల యెక్కువగా నుండును. దువ్వుటవలన ఆనలుసులు అందులోనుండి చాలతగ్గెను. ఈ విధమున నూలుతో గావించిన పరిశోధనలఫలితములను, ప్రత్తిపోగులతో గావించిన పరిశోధనలఫలితములను కలిపి చూడగా, "దువ్వుట వలన" ప్రత్తికి నాణ్యమైనహారము నిచ్చుటకు గలుగుటకు ముఖ్యముగా అందుచే పోగులన్నిటి పొడుగున్ను దాదాపు ఒకటే తీరునవచ్చుటయు, ఒకచోట లావు ఒకచోట సన్నము లేక అంతటను సమానమగుటయు—కొవ్వములుగాని ఆపోగుల పొడవులలో యేమాత్రమైనను హెచ్చువలనేర్పడుటగాదు. సామాన్యపద్ధతిని, పెద్దయంత్రముల పద్ధతిని అవలంబించిచూడగా, పెద్దయంత్రములవలన సామాన్యపద్ధతిలోకంటె త్రుంపులు చాలతక్కువయగుటయు, నూలు యెక్కువసమముగనుండుటయు గమనించబడినది.

నూటికి 20 వంతున „దువ్వగా" ప్రత్తిలో నాణ్యమైనహారము నిచ్చుశక్తి చాల హెచ్చెను. కాని నూటికి 30 వంతున "దువ్వి" నపుడు తక్కిన నూటికి 10 వంతున చిన్న పోగులు నష్టమైనందుకు తగినంత లాభము అన్ని సందర్భములలోను కనిపించలేదు. కొబట్టి యెంత యెక్కువగా "దువ్వుట" చేసినచో ప్రతి సందర్భములోను లాభము దానికి తగినట్లు హెచ్చుచుండకపోవచ్చును. సుతిఎప్పుడు నూటికి ౩౦ వంతునకు చిన్నపోగులను తీసివేయవచ్చును, ఎప్పుడు నూటికి 20 వంతు వర్గనిలుపవలెననునది మాలువడుకు పద్ధతిని బట్టియు, ప్రత్తి రకమును బట్టియు నిర్ణయించవలసి యుండును. అయినను ఒకమోస్తరు గుర్తుగా నుండుటకు యింతమాత్రము జ్ఞప్తిలో నుంచుకొనవచ్చును.

నూటికి 20 వంతున చిన్నచిన్న పోగులను తీసివేయుటవలన చాల నాణ్యమైన దారము వచ్చిన సందర్భములలో, నూటికి 30 వంతున అట్టిపోగులను తీసివేయుటచే అనాణ్యము „౦తకంటె యేమియు అంత గొప్పగా హెచ్చలేదు. అట్లుగాక నూటికి 20 వంతు "దువ్వట ము" చెడినను, వచ్చిననూలు అంత నాణ్యముగా నుండనిచో, నూటికి 30 వంతు చిన్నపోగుల తీసివేయుటకు అవకాశము గలదని అర్థము.

నూటికి 20 వంతున చిన్నపోగులను తీసివేసి పెద్ద యంత్రమునందు నూలు తీసినచో నూటికి 30 వంతున చిన్న పోగులను తీసివేసి సామాన్యపద్ధతిచే నూలువడకిన కలుగు లాభముకే కన్పించును. కొబట్టి నూటికి 30 వంతున చిన్నపోగులను తీసివేసే సామాన్య యంత్రముతో నూలు వడకుటకంటె నూటికి 20 వంతున చిన్నపోగులను తీసివేసి పెద్ద యంత్రముతో నూలు వడకుటయే యెక్కువ లాభకరము, తక్కువ ఖర్చుతో తెల్లిపోవునది.

"దువ్వటములో" తీసివేయబడిన చిన్నపోగులను తక్కువ రకపు ప్రత్తితో కలిపి ఒక ప్రత్యేక పద్ధతి ప్రకారము నూలుదీయుట ఏమాత్రము కష్టమైన పనికాదు. పైజెప్పిన ప్రసిద్ధరకములలో మొదటి మూడింటితో పరిశోధించి చూడగా, దువ్వటములో తీసివేయబడిన పోగులలో నూటికి 20 వంతున తక్కువ రకములో చేర్చి వడికినప్పుడు వచ్చిన నూలు కలిపిలేని అసలు రకపు ప్రత్తితో ఆదేవిధముగ తీయబడిన నూలుకంటె కొంచెము బలహీనముగ నుండెను. నాలుగవరకపు ప్రత్తితో పరిశోధన చేసి చూడగా కలిపి చేసినప్పుడును చేయనప్పుడును గూడ ఒకటే ఫలితము కనుపించెను. మరియు కలిపిన ప్రత్తినుండి తీయబడిన నూలు స్వచ్ఛమైన ప్రత్తినుండి తీయబడిన నూలుకంటె యెక్కువ ముకరగా నుండెను. కాని ఉపయోగించుకొనుటకు కించెంత మురకగా లేకుండెను. ఈచిన్న కమ్యూనికలో పరిశోధనల ముఖ్య ఫలితములను చాల సంగ్రహముగా నిచ్చుటకు మాత్రమే వీలైనది. ఇంకను విశేషములు కావలయునన్నచో, యీ పరిశోధనల వివిధ ఫలితముల సంపూర్ణ చర్చ కావలయు, నన్నచో టెక్నలాజికల్ బులెటిన్ సీరీస్ A నెం. 27 ను చూడవచ్చును.

మధుమేహ కణముగా దువ్వబడిన పైపాలుగురకముల ప్రత్తులలో పొరిగోదించి పలపోగులయెక్కువ పొడుగు ఏకబడిన ప్రత్తి కంటె కొంచెము యెక్కువగానో లేక దానికి సమానముగానో

ఆరోగ్యము వైద్యము

మన భారత భూమి యింత హీన స్థితియందున్నను, నేడే తన తప్పు త్రోవను గ్రహించి మంచిమార్గము నవలంబించకుండునా? ఓ నవీన యువకులారా, నేటినుండే యైనను మనము చేయు కార్యములను దిద్దుకొన్న, నేటి మన భారత సోదరులకును, మహాత్ములైన మనపూర్వ భారతీయులకును యెన్నో మార్గముల పన్నె తెచ్చినవార మగుదుము. నేడు అనేక యువకులు బలహీనులై శరీర దార్ఢ్యమును, మేధాశక్తిని, ధైర్యస్థైర్యాదులను గోల్పోయి భయంకరమైన వ్యాధులకు లోనై చిన్నతనమునందే మరణించుచున్నారు. మనోవాక్కాయ కర్మముల చే జననేంద్రియములకు ప్రకోపము కలుగజేయు సర్వవిధ కృత్యములను యెన్నటికిని దరికి చేరనీయరాదు. ప్రాణాయామము, ఉడ్యాన, నౌలి, సర్వాంగాసనము మొదలగు సాధనములు చేసినయెడల, సహజముగు వీర్యోత్పత్తి నిలచిపోయి, ఆదివరకే నశించిన సర్వాయవములు తొల్లింటి స్వాస్థ్యమును బొందును.

ప్రాణాయామము

ప్రాణాయామము వల్ల దీర్ఘజీవితము సాధ్యమగుచున్నది. ప్రాణవాయువగు "ఆక్సిజను" ఆటోశక్తికి కారణమై యున్నది. మనశరీరమందు మలిన పదార్థములు సాధారణముగా "కార్బను" అను ఘన పదార్థములతోను, "హైడ్రోజను"తోను గూడినవై యున్నవి. తగినంత ప్రాణవాయువు చిక్కని పక్షమున మలినపదార్థములు దానిచే భస్మీపటలమై వెలుపలకు పంపబడుటయు, పరిశుద్ధ రక్తనాళముల వెంట ప్రసరించి నరములకును కండరములకును పుష్టిని గలిగించుటచేత మనకారోగ్య మేర్పడుచున్నది. ఊపిరితిత్తులు సరిగాపనిచేయకున్నను, తగినంత ప్రాణవాయువును పీల్చకున్నను, మనుష్యుని శరీరమున కల్మష పదార్థములు నిలచి, రక్తముతో మిళితమై దేహమునవ్యాపించి యనేక విధములగు వ్యాధులను గలుగజేయును. "హా యోగ ప్రాణ" అను శ్రుతిని అమెరికాలో గొప్ప శాస్త్రవేత్తలు సమర్థించుచున్నారు. ప్రతిదినము కావలసిన ప్రాణవాయువు 1600 గ్రైనులుండునని అంచనా వేయబడి యున్నది. హైందవులచే వాయుపుత్రులుగ పరిగణింపబడుచున్న భీమ, హనుమంతులు మిక్కిలి బలపరాక్రమశాలు రనుటవల్ల వారి యోగాభ్యాసమే అందులకు కారణమనియు, వారు వాయువును తమగురువుగా నెంచినవనియు తెలియుచున్నది. "సరియైన వ్యాయామము చేత ముదిమిని దూరముగ బారద్రోలవచ్చును. పరిశుద్ధమైన రక్తము, క్రమమైన రక్తసంచారము, నాడులకు తగినంతపుష్టి, నిరభ్యంతరముగా మలమూత్ర విసర్జనము, శరీరలాఘవము మొదలగునవి కలిగి యుండవలెనన్న నేవిధమైన వ్యాయామమైన నొకటి తప్పక ప్రతిదినము చేయుచుండవలెను. అందులోను వయస్సు గలవారు ప్రతిదినము తప్పక ప్రాణాయామమును క్రమముగా చేయుచుండ వలయునని బెర్నార్ మ్యాక్ ఫ్యాడన్ గారు 1926 వ సవంబరు నెల "ఫిజికల్ కల్చరు" సంచికలో వ్రాసియున్నారు.

ఈ సాధనము శరీరము ననేక పరిస్థితులలో నాశించియుండవచ్చును. అందు కొన్నిటిని క్రిందవ్రాయుచున్నాను.

1 సౌకర్యము నిశ్చలముగా నిలువబడి ముక్కు ద్వారా గాలిని 3 మొదలు 5 సెకండ్లవరకు లోనికి పీల్చుము. తిరుగవాని ఖదావముగా 3 మొదలు 5 సెకండలలో గాలిని వదలుము. ఇది దినమునకు 10 మొదలు 20 పర్యాయములు చేయును.

2. లోపలనున్న వాయువును యథాశక్తి వెలుపడనీక, కొంతకాలమాపి, ఎడమ ముక్కు ద్వారముకుండా గాలిని నెమ్మదిగా పీల్చుకొనవలయును. (దీనిని పూరకమందురు.) తరువాత లోపలనున్న వాయువును వీలైనంత సేపు లోపలనే యిముడ్చవలయును. (దీనిని కుంభకమందురు.) తేమసరి మెల్లగా కుడినాసికా ద్వారముగుండా వెలుపలకు దీయవలయును. (దీనిని రేచకమందురు.) రెండవ సారి కుడి ముక్కు ద్వారముగుండా గాలినిపీల్చి, ఎడమ ముక్కు ద్వారా రేచించవలయును. మాటిమాటికి తప్పక జేయకూడదు.

ఈవిధముగా ప్రాణాయామము నిత్యము నభ్యాసము చేయుటవలన శరీరము తేలికయగును. అభ్యాసము కొను కొను కేవలము కుంభకమగును. ప్రాణాయామము చేయుటవలన పైత్యము, దగ్గు మొదలగు వ్యాధులు నెమ్మదించును. శరీరవ్యాయామము చేయువారు, వారు చేయు సాధకములలో మొట్టమొదట ప్రాణాయామమే ముఖ్యసాధకము. బాగుగా పైజెప్పిన ప్రకారము గాలినిపీల్చిన, యెవరు రోమములు నిక్కబొడుచుటయేకాక మంచిశక్తియు, ఆరోగ్యమును, శుభ్రత్వమును సమకూరును. దీనిని సలుపుటకు ప్రాతఃకాలమే అనుకూల సమయము. [illegible] ప్రాతఃకాలమున నిద్రనుండి లేచి [illegible] కాలకృత్యములదీర్చుకొని [illegible] అభ్యసించవలెను.

ఉడ్యాన

ప్రథమమున నూపిరితిత్తులయందుండు గాలిని సాధ్యమగునంతవరకు బయటకు వెలువడనిచ్చి, తరువాత నాదరమున నుండు కండరముల పరులగనుంచి నాభియొక్క క్రిందిభాగమును, పైభాగమును ప్రక్క నెముకలలోనికి జొచ్చినట్లు తగులునట్లుగా, నెమ్మదిగా లాగుకొనవలయును. మరల యుదరమును యథాస్థితికి తెచ్చుటకు గాలిని లోనికి పీల్చవలయును. ఇట్టిసమయమందు తగిన జాగ్రత్త వహించవలెను, లేనియెడల ప్రమాదము సంభవించును సాధకుడు రెండుపాదములకు నడుమ నెడమ్పు యుండునట్లుగా నిలువబడి మోకాళ్లను కొద్దిగా ముందుకువంచి, తన రెండు అరచేతులను మోకాళ్లమీదనుంచి, శరీరమును శిరముతో కూడ కొద్దిగ ముందుకువంచి, పైచెప్పినవిధముగా కడుపును లోనికి పోవునట్లు చేయవలయును.

నౌలి

ఉడ్యానస్థితియందున్నప్పుడు ప్రయత్నపూర్వకముగా నుదరమునందు "రెక్టస్ ఎబ్డామినస్" కండరములను సంకోచము నొందించి యుదరమునుండి ప్రత్యేకించిన యెడల మాత్రనాళముగూడ యట్టునిటు తిరుగును. ఈకండరమును ఉదరమధ్యభాగమునకు తెచ్చినప్పుడే నౌలి యందురు. హృదయదౌర్బల్యముకలవారు దీనిని చేయరాదు.

ఓ భారతసోదరులారా! కాఫీ, టీ, బీడి, చుట్ట వగైరా మత్తుపదార్థముల అభ్యాసమునుండి తొలగి, పైజెప్పినవాటిని గురించి ఇదివరకు కొంతయున్నను తెలిసినవారినుండి నేర్చుకొని వాటిని క్రమముగా నభ్యసించెదరని నమ్ముచున్నాను.

సర్వసాధ్యస్వదకలితము)

గమనింపవలసిన విషయాలు

ఆత్మ హత్యలు:—

బెంగాలులో నౌకరీలు దొరకక కూడులేక ఆత్మహత్య చేసుకొనువారి సంఖ్య ఏటేట యీ విధముగా హెచ్చుచున్నది.

౧౯౩౦	సం॥లో	౧౧౭
౧౯౩౧	,,	౨౧౧
౧౯౩౨	,,	౨౦౦
౧౯౩౩	,,	౨౦౮
౧౯౩౪	,,	౨౦౨

మన విద్యా విధానములో, మన ఆర్థిక జీవనములో మార్పు చేసికొనే అవసరము చాలా కలదు. గ్రామముల వైపు మన దృష్టిని త్రిప్పి ఆర్థికాభివృద్ధికి తోడ్పడవలెను.

స్త్రీల నెత్తుకపోవుట

ఈ నేరములు హిందూ దేశములో దినదినము వృద్ధియగుచున్నవి. కేవలము హిందూ స్త్రీలనే యెత్తుకొని పోవుచున్నారని చెప్పజాలము. ముసల్మాను స్త్రీలను కూడ ఎత్తుకొని పోవుచున్నారు. అట్లెత్తుకొని పోవువారు హిందూ ముసల్మాను జాతులవారుభయులును కలరు. ఈ వారములో బెంగాలులో మూడునాలుగు కేసులిట్టివి జరిగినట్లు పత్రికలలో ప్రకటింపబడినవి. బయటపడని నేరము లింకెన్నియున్నవో! జయకరు గారు ఒకమారు ప్రత్యేకముగా హిందూ స్త్రీలనుగూర్చి చెప్పుచు ప్రతి దినము మొత్తము హిందూస్థానములో ౧౨ గురు స్త్రీలు పంతువ యిట్టి కష్టములకు లోనగుచున్నారని చెప్పియుండిరి.

ఈ పరిస్థితులను జూచిన మన దేశ స్త్రీలకు ఆత్మరక్షణ శక్తి బొత్తిగా లేదని చెప్పవలెను. ఇట్టి పరిస్థితులలో స్త్రీలకు శస్త్రవిద్య నేర్పించుట మంచిదిగా నుండదా! వారికి పెండ్లిండ్లలో బంగారు డావులిచ్చుటకు బదులు కత్తులిచ్చుటమేలు. ప్రతి స్త్రీయు తన మానము కాపాడు శక్తిగలిగిన యెట్టి అపచారమును వారియెడ కలుగనేరదు. మన దేశములో పాశ్చాత్య స్త్రీలనుగాని పఠాను స్త్రీలనుగాని యెత్తుకొని (Kidnap) పోవుటలు వినము.

సెబాస్ చంపాదేవి!—

చంపాదేవి అను కలకత్తా స్త్రీ తన మానభంగము చేయ ప్రయత్నించిన నొక నీచుని ఆత్మరక్షణము చేయుటలో పొడిచి చంపినందున ౨౦౦ రూపాయిల జుర్మానాతో కోర్టునుండి విముక్తి నొందెను.

కల్తీ! కల్తీ!

బెంగాలులో గత సంవత్సరము భోజన పదార్థముల కల్తీచేసిన నేరములో ౪౪౯౩ గురి చాలాన్ చేసి అందు ౩౯౦౯ మందికి శిక్ష యిచ్చినారు. మొత్తము వసూలైన జుర్మానా ౩౦ వేల ౨౩౦ రూపాయలు. మన హైద్రాబాదులో నెందరికి శిక్షలైనవో యీవిషయము ప్రత్యేకముగా మన న్యాయశాఖవారు తమ రిపోర్టులో ప్రతి సంవత్సరము తెలుపుట మంచిది. మన నగరములో మంచినెయ్యి కండ్లచూచిన వారెవరు? ఆదేపనిగా నెవ్వ తీసుకుందమన్న దానిలోకూడా పెండోపెండీ పౌజర్. తుదకు మూనెఅయిన కల్తీలేనిది దొరకదట. హోటళ్లలో కూడ కల్తీలేనిటింది దొరకదట్లే. అచ్చుటనుంచి,దుర్వ్యాపన,ఆనారోగ్య పద్ధతులు, చూచిన బ్లైన అంటురోగములు, ఇతర జాడ్యములెన్ని అచ్చట యుత్పన్నమగునో తెలియగలదు. ౧౦ ఏండ్లక్రిందట హైద్రాబాదులో హోటళ్లు ఏ అరడజను వుండెనో! కాని ఇప్పుడు వీధి వీధికి సందు సందుకు హోటళ్లే, గ్రామఫోను, రేడియో, ధ్వనులు రాత్రింబగళ్లుండును. ఈ హోటళ్లను గురించి సర్కారు వారు నెమ్మదిగా శ్రద్ధ తీసికొనవలెను. బెంగాలులో నుండినట్లే (బెంగాల్ ఫుడ్ అడల్టరేషన్ యాక్టు) [illegible] ఉండవలెను

సనాతనులకు సవాల్

హిందూ మతములో చిల్లరజాతులలో తప్ప పైజాతులన్నింటిలో విడాకుల పద్ధతి లేదు, మగడు భార్యను వదలిపెట్టినను భార్య మగని వదలిపెట్ట వీలులేదు. మగడు నలుగురి స్త్రీలను పెండ్లిచేసుకున్నను, భార్య కింకొకమగని పెండ్లిచేసుకొను హక్కు లేదు. మగడు భార్యనొల్లకుండిన భార్య చచ్చువరకు కుర్చుండవలసినదేకాని విడాకులుపొంది యింకొకనిని చేసుకొనజాలదు కదా! యీ యవస్థనుండి తప్పించుకొనుటకై ఒక హిందూ స్త్రీ కనిపెట్టిన నూతన విషయ మింతవరకు హిందూ ప్రపంచములో నెవ్వరును కనిపెట్టలేదన వచ్చును. బెంగాలులోని జెస్సోరు అను ఊరిలోని చారుబాల అనే స్త్రీ ౧౯౧౧లో హరిపాద అనే వాన్ని పెండ్లి చేసుకున్నది. 1929 వరకు అతనితో సంసారము చేసి పిల్లలు కన్నది. 1933లో "నేను ముసల్మానుమతములో చేరినాను. కావున నాకు విడాకులిప్పించండి" అన్నది. అనేప్రకారం విడాకులు పొంది రెండవనెలలోనే మళ్లీ ఆర్యసమాజముద్వారా హిందువై కృష్ణవినోదఅనే రెండవభర్తను పెండ్లిచేసుకొన్నది. బహుశా ఆమెను మొదటిభర్తను వదలి రెండవవానిని పెండ్లిచేసుకొనవలెననియిష్టముండెనేమో, అందుకిదొకయుక్తి. సనాతనులూ! ఇంక చెప్పుడు. విడాకుల చట్టము లేకపోయిన హిందూస్త్రీలు ముసల్మానులైనప్పుడు విడాకు లియ్యవలసి వచ్చును కదా! అప్పుడు నంబిసోమయాజుల కథవలె నుండునా లేదా!

మంగలికత్తుల లైసెన్సు

కోయంబత్తూరులో మునిసిపాలిటీవారు మంగలివాండ్లను లైసెన్సు పొందుమన్నారు. ఏమైనాసరే, కత్తులు చిలుముపట్టినా, బోడితలలు పెరిగినా, గడ్డాలలో నెలుపడినా, ఎవరు చచ్చినాసరే మేము లైసెన్సు పొందము అని నాయీబ్రాహ్మణులు నిశ్చయించుకొన్నారట. దీనినేనే అనీధార్మవ్రతం అన్నారు ఉపనిషత్కారులు.

కుంభకోణం

కుంభకోణంలో ఒక యువకుడు కవరులో వ్రాసిపెట్టిన ప్రశ్నలకు జవాబు చెప్పుచున్నాడు. పైకముతీసికొని కవరు కెవ్వరులేనిది చూచి చాకచక్యముగా తెరచిచూచి జవాబుచెప్పుటను కొందరు కనుపట్టగా క్షమాపణ కోరుకున్నాడట. సీ. ఆర్. రెడ్డిగారికి సంగతి యింకా తెలియదేమో!

—భావకవి.

అరవిందుడు

(మునుపటి పేజీ తరువాయి)

ప్రతిమానవునియందును దివ్యాంశము గలదు. దానిని సరిగా కనుగొని వికసింపజేసి, పరిపూర్ణత నొందింపవలెను. ఆత్మవికాసింపు కొలది ఉపాధ్యాయుడు దానికి అనుకూలమైన ఏకైకమార్గమున దానిని నడిపింపవలెను" అని అరవిందుడు వ్రాసినాడు. అరవిందుని భావము ఉదారమైనది. నేటికాలపు వృత్తివిద్య, సైన్సు, కళలు, దేహపరిశ్రమ మున్నగు విద్యలను బ్రహ్మచర్య పద్ధతితో జేర్చి క్రొత్త యువకులను తయారు జేయుటయే అరవిందుని సంకల్పము. కాని అట్టి సంకల్పమును తానున్న కళాశాలయందు ఆచరణలో పెట్టుటకు అక్కడి అధికారులు అంగీకరింతురా? కనుక సంఘర్షణ తప్పనిదయ్యెను. అరవిందుడు అంత జీతము గల ఆ ఉద్యోగమునను—ఆదే ఉద్యోగమందుండినచో అరవిందుడు మున్నెంతయో గొప్పపదవులను పొందియుండ గలిగినవాడు—తిలాంజలి వదలి తన సంకల్ప సాధనకై బెంగాలు రాష్ట్రములో నేమైన అవకాశములు లభించునేమోయను ఆశతో బెంగాలుకు చేరుకొనెను. కాని తుదకు అదియు నిరాశ యయ్యెను. ఓలనవ యేకలకత్తా నేషనల్ కాలేజి అరవిందుని [illegible] ఏరికోరి ఆహ్వానించుకొనెనో ఆ కాలేజి అరవిందుని వదలుకొనుటకు కూడ వెనుకాడలేదు.

నేషనల్ కాలేజి వదలిన తర్వాత అరవిందుని జీవితము మిక్కిలి ప్రకాశవంతముగు ఘట్టములో ప్రవేశించుచున్నది. ఆతకాలపు నిస్సహాయపడు సంస్థలలో తనశక్తుల్ని ప్రకాశము భారతజాతికి నూతన జీవము బోయుట అసాధ్యమని అరవిందుడు నిశ్చయించుకొని స్వాతంత్ర్యమార్గ మన్వేషించసాగెను. అయన్వేషణఫలితమే వందేమాతరం రోజులు. సర్వశక్తి స్వరూపిణి యగు ఆ మహామాత [illegible] త్యాగము చేతగాని, యెట్టిసంకల్పమైనను సాధ్యము గాదని అరవిందుడు సందేశమిచ్చెను. దుర్భరకష్టజాలసంతప్తులగు దేశీయులు, ఆక్రందనము ఆలో అరవిందుని నాయకత్వము [illegible] గడెను. అరవిందుడు ధనమును, సుఖమును, బంధువులను, భార్యాపుత్రులను సహితమువదలి తనను పరవాని యిడుములకు సమర్పించుకొనెను. కారాగారవాసము దగుల్కొనెను.

వందేమాతరము మొదలుకొని అలీపూరుచెరసాల; ఉత్తరపాడు మొదలుకొని చంద్రనాగూరు వరకును; అతినిదూరి ఆమహామాత్రను జేరుటకై తాను బోయినచోటనెల్ల అరవిందుడు చేసియు ఉపన్యాసములలో వందేమాతరం ముద్రవేయు [illegible] లేదు.

అరవిందుని వ్యాసములున్న మాతృభూమి [illegible] పత్రికలచే రాజకీయముగు [illegible] పెంచబడెను—అట్టి రాజకీయము మాత్రమే నాకు [illegible] జీవముగల [illegible] విశ్వశక్తియే అరవిందుని ప్రేరేపించిన మహామాత. సకలజాతులను [illegible] ఆనుష్ఠించు అభివృద్ధికిని సుఖమునకును, శాసకభూతములగు భావములు అతన్ని [illegible] గలుగును, అని అరవిందుడు ప్రతిపోటను సందేశించుచుండెను. అరవిందుడు బోధించిన మతమొక్కటియను నేమనగా భారతదేశము స్వాతంత్ర్యము గోరుటకెన యుంటివస్తువుల నసుభవించి భోగ్యనిమిత్తకొనుచుగూర్చుండుటకుగాదు. నేను ప్రాశ్చాత్యజాతులు, పరాక్రమ శక్తిపుష్కలతతో ఆత్మరత్నమునే మరచుచున్నది. అయాత్మరత్నము మరగులుకొల్పుటకు భారతజాతికే అర్హతయు శక్తియుగలవు. అస్వతంత్రమై తానేతమన్న లోనున్న భారతజాతి అన్యుల ఆత్మల నెట్లుద్ధరింపవెట్టగలదు. కావున ప్రపంచకళ్యాణము నకై భారతజాతికి సంపూర్ణ స్వాతంత్ర్యము ఆవశ్యకసరము. ఇదియే అరవిందుడు మాతకోసం [illegible] చేసి [illegible] [illegible]

[illegible]

తక్కావి దేవి, నెం. 33.

(ఉపాసకుడు)

నేను [33] కోట్ల దేవతల వరప్రసాదిని. కనుకనే నానంబరు [33] బడినాది. ప్రజలు నన్ను బాకీపు తక్కా [వర్షముల ఋణపోరుటు] అందురు. నామహిమ యెవరికిని తెలియదు. నేనాడినది ఆట. పాడినది పాట. నాపై యెవరు దావాజేసి నెగ్గరు: [illegible] ఆకటి వోటి వ్వను. తెలివిగలకరణము తన యిష్టప్రకారము నన్ను సింగారించును. గిర్దావరు నన్ను పూజించును. తహశీల్ తాలుకాదార్లందరు నాకు జోహారు లర్పింతురు. కొండే గాండ్రుకు నాపై కోపముజేసి అధికారులవద్ద అగ్రిక్షుగు. కాని యేమిలాభము. నిముసము లోపల నిర్వీర్యులజేతును. నా పుట్టుపూర్వ మెవరికి తెలియదు. నాకాధారము వర్షము. వానవచ్చేది ప్రాణము బోయ్యేది యెవరికెఱుక? కనుకనే నామాయకూడా తెలియదు. ప్రభుత్వము నన్ను నమ్ముకొని ప్రతి సంవత్సరము లక్షల రూపాయలు రైతులకు మాఫీలిచ్చుచున్నారు. అడబ్బు మొత్తము పై మూడు పాళ్ళు కరణములకు జెందును. దానిని తెలివిలేనిదే వేలు జమాబందీ మామూళ్ళ పత్రములో పర్యాయ పెట్టుచున్నారు. ఇక పోరుగల యేదైతునకైన నాపలన కొంతలాభముగలుగవచ్చును, కాని ఆతడు ప్రభుత్వమునకు నష్టము సేయవలెనని కోరడు. ప్రతి కార్తెలో ప్రతిగ్రామముబోయి ప్రతినంబరు చుట్టు దిరుగుట గిర్దావరు విధియని అధికార్లు జెప్పుదురు. ఆ పని గ్రామోద్యోగుల కర్తవ్యమని, గిర్దావర్లు జెప్పుకొందురు. ఇక గ్రామోద్యోగులలో పోలీసు పటేలునకు నాతో జోక్యమేలేదు! మాలీ పటేండ్లలో నూటికి [౯౯] వంతికి నక్షామైన తెలియదు. కరణమిచ్చిన జాబిత ప్రకారము కౌలికాండ్రవలె పనులు సేయుదురు. చేనుపులపైదిరిగా నీరడికాండ్రను, మరియు జర్పముతో దిరిగి తలారివాండ్రను విద్యా సంస్కారమే లేనప్పుడు ఏనంబరు శేద్యమైన దెట్లు తెలియును? తుదకు బాకీపుతక్కా గచనకరణము మెడకు బడినది. దివారాత్రము లతడు, ఫలాని ఫలాని తక్కాల మిజాజా [మొత్తము] ఫలాని తక్కాలో ఫలానిఖాన గోష్వారాకు కలుపవలెనని; మీజానుల మెరమెర ఒకవంక, ఎప్పుడే జవాబువచ్చి, ఇదేభడే, కాకీపుచే, కచ్చేరికీ డ్పుకొని వెళ్ళునని యొక వంక, కాగితములు సిద్ధముగాక, దశ్శన్వదిక్క. దాగిలి మూతలాడు కరణము, సమయముపై నాచర్య సత్యముగా వ్రాయుటెట్లు?

ఇన్ని యిక్కట్లు తెచ్చుకొనుచు, రెండు మూడువాళ్ళ కరణీకము దిక్కుచు, పాటుగూళ్ళలో ప్రొద్దుబుచ్చుకొనుచున్నవాడు గాన ఎప్పుడో జ్ఞాపకము వచ్చినప్పుడు, తెలకోరాదు వెలలకో వ్రాసి పంపుచుందురు. అందులో తప్పులుంటె, ఎవరైన జమాబందీలో జోక్యము గల్గించుకొను వారుంటె, అనవసరములో నన్ను చించి చెండాడి, అనుకూల్యముగా కల్పింతురు. పోలీసుపటేండ్లందు "సోకకంటా పాసము జేసుకొని వ్రాసె రోజునాంచాలనైన, వారమున కొకసారి పోలీసు రావలెను తప్పి ఆటుదురు. కానిఏడాది కొకసారి మహాఫిజాలో ఒప్పజెప్పు నప్పుడైన నన్ను కన్నెత్తిచూడరు. శ్రద్ధతోట నాచర్యలన్ని యెప్పటికప్పుడు వ్రాసినచో నా మహిమ బహిరంగమగును. పైరులు పండునది యెంతమనది, శాశ్వితోగములు వచ్చేది రానిది, పశువులు పాలిచ్చునది, చింతలు, శీతాఫలములు మొదలైనచెట్లు పూత కాతబట్టునది! నావల న గ్రహింపవచ్చును. చెరువు కుంటల మట్టి [శికం] సేద్యోపయోగ్యమైనది. చేపల పెంపు నానుండి తెలుసుకోవచ్చును. ఏలము [పబ్లిక్] లాభనష్టముల జోస్యము చెప్పగలను. కాని అదిమొదలి యంత్యము వరకు నా యథార్థ చర్య గ్రహించవలయును జమాబందీకి నేనులో భారమని సహాయ మాయ గ్రహించ [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

తిని. కాని నామహిమయొకసమర్థించలేదు. నాస్వీయచరిత్రవిశ్లేషణ [illegible] మహాత్ములారా. [illegible] ప్రాయవలెనంటే మహాభారతకథ మించిపోవును. ఏమిలాభము! ఎవరికి [illegible] లేదు. నాగుట్టు సదేము గొప్పవా? [illegible] సరాప్పమని ఆవదేయువా [illegible] దాగుసులకు [illegible] కాని నన్ను దుర్మార్గమను [illegible] యందులేదా! నేను తెలంగాణ [illegible] మాంసాసుల [illegible] సహాను భావ్యమైన గుణ్యాలసారు [illegible] సకలోసైన నాచర్యను [illegible] ములో [illegible] లేదు. నేను కరణముకిలమాను [illegible] సాయకుల శీకోరు సేయుచున్నాను. [illegible] నన్నుపట కళేబరముల [illegible] ద్యము చెప్పించుచున్నాను. [illegible] జంబుకములు, కాకగృధ్రములు, [illegible] ఆకాలమృత్యువు [illegible] రయ్యో! పాపము శమించుగాక! [illegible] న్ని కూలుచున్నవిగదా! [illegible] స్నది, కనుక గోలకొండపై [illegible] చెప్పుచున్నాను. [illegible] అటివాసన్నారని, నామాటల తప్పుగాజేసినచో కలపై ముద్రించుటకు సంపాదకుల ప్రార్థించుచున్నాను.

పాఠకులారా! అజ్ఞానాంధకారము విజ్ఞానభానోదయమునుండి పటాపంచలగుచున్నది. కనులువిప్పి చూడుడి మీయెదుట నిలుచున్న దెవరు? అదే బాకీపుతక్కా దానినంబరు [33] అందులో కరణము అనుమానించక వంటనీని [illegible] ప్రవాసి సర్కారీనష్టము; భూమినిర [illegible] నుండి పేదలకొరకు కుంటనీరు [illegible]

ప్రాసి [illegible] నష్టము సేయుచున్నాను. కుంటల [illegible] [illegible] అనాదెలలో [illegible] గిర్దావరు వచ్చునా, లేక, పోవు [illegible] [illegible] తప్పమాకొంత, లేక [illegible] "కాలికనుండు [illegible] [illegible] వెళ్ళును. [illegible] ఏదాదికొకసారి [illegible] [illegible] నాటికి పని [illegible] [illegible] వసంతమో, ఒకటికే [illegible] లేక సంతోషము. పోయెను [illegible] ఒకటికే [illegible] [illegible] కాలముందు [illegible] [illegible] ఆవశ్యమని [illegible] అవనిలో, అంధకారములో, [illegible] [illegible] అంటే [illegible] [illegible] వీటిలో మునిగి బంగార [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కాని అటిని కనులు మూసి గనులే [illegible] చూసము! చూసము!! గటి [illegible] లేదు. ఇక ముందైన [illegible] పట్వారీల బాకీపు తక్కాలపై సర్కారు డబ్బు ఆమ్మచెబాద్యమైన రైతుల సంతకముల వెంటవెంటతీసుకొనవలెను. బాకీపుతక్కాలకు రైతుసంతకము [illegible] అంటిలేక ప్రభుత్వమునకు [illegible] నానా [illegible] కావున శోకభక్తులంధరు [illegible] గాన నానుల [illegible] గాక.

ఆంధ్రులకు
౨౦ లక్షల నిజాం రాష్ట్రాంధ్రుల ఆశీస్సు లకి ముఖ్యస్థానము గోలకొండ పత్రికా పోషణము

గోలకొండపత్రిక

GOLKODA PATRIKA
HYDERABAD DECCAN
The First Telugu Bi Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు
నిజాం రాష్ట్రపు ఎనిమిది జిల్లాల్లోని ఆంధ్రులలో వ్యాపారాభివృద్ధికి సాధనము గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 10. | సెప్టెంబరు 9 వ తేది 1935 సం॥ సోమవారము | No. 34.

అబిసీనియా దేశపు స్థితిగతులు

అబిసీనియా దేశీయులకును ఆశియాఖండవాసులకును ప్రాచీన నాగరికతయును జాతి లక్షణములును సమానములు

సి. ఎఫ్. ఆంధ్రూసుగారు

[ఆంధ్రూసుగారు అబిసీనియాను గురించి మూడు వ్యాసములను వ్రాయదలచిరి. ఇది మొదటి వ్యాసము]

ఇటలీ, రాయబారి నాకు వ్రాసిన - హితగి లేఖ యిండియాదేశపు పత్రికలలో ప్రకటింపబడెను. దానిలో నొక ముఖ్య విషయము పైగూర్చి నాకు తెలిసిన సంగతులను నేను వెంటనే ప్రకటించుట చాల అవసరమని తలచి యీవ్యాసమును వ్రాసితిని.

అబిసీనియా దేశీయులందరును అనాగరకులును క్రూరులును అటవికులు కారు. అడవి జాతులవారు కొందరు అబిసీనియా సరిహద్దులలో మాత్రమే నివసించుచున్నారు. వారు కెన్యా, సోమాలిలాండు, ఇరిత్రియా దేశములపై దాడిసలిపి అక్కడి ప్రజలను తీసికొనిపోయి బానిసలనుగా చేయుచున్నారు. ఈ దుష్కృత్యములను నిలిపివేయుటకు కెన్యా సరిహద్దులో నియమింపబడిన యొక చిన్న సేన వీరిని నిరోధింపగలిగెను. మారుపు జిల్లాలలో గూడ అబిసీనియా చక్రవర్తి అధికారము బాగుగా స్థిరపడుచున్నది." అబిసీనియా దేశమునకు ప్రత్యేక లిపి విజ్ఞానముకలదు. ఆసియా ఖండముతో దీనికి సన్నిహిత సంబంధమున్నది. 200 సంవత్సరములనుండి యీదేశచరిత్ర వ్రాయబడెను. క్రీస్తుశకము 300—350 సంవత్సరములలో యీ దేశీయులందరును క్రైస్తవులైరి. తరువాత, యాదేశమున గొప్ప భక్తులగు స్త్రీలును పురుషులును చాలమంది దయించిరి. ఈదేశము ప్రత్యేకముగా నుండుటచే పాశ్చాత్య నాగరికతా (సైన్సు) పరిశోధనలు, శోధనలు, వాణిజ్య పరిశ్రమలు మున్నగునవి యీ దేశములో వ్యాపించలేదు. అందువలన యీదేశమునకు మతమునందు నమ్మకమును భగవంతుని యందు భక్తియును చాల హెచ్చుగా నున్నవి. వీరు చాల ప్రతాపశీలురు, స్వాతంత్ర్యప్రియులు. ఈ లక్షణములు మూరులకు కిరాతకుల కుండవలసిన విషయమందరికిని తెలిసియే యున్నది గాన వీరు క్రూరులగుకిరాతకులు కారు.

ఇటలీ రాయబారి నాకు వ్రాసిన లేఖను నేవరసికి టపాలో జవాబువ్రాసితిని. "ఆసియా ఖండవాసులు చాల అధికమగు విజ్ఞానము కలిగియున్నారు. ఆఫ్రికా ఖండవాసులు క్రూరులు, అనాగరకులు, నల్లగానుందురు" అని యారాయబారి వ్రాసెను. ఇట్టి భేదము నాకు నచ్చదు. ఆసియాకును అబిసీనియాకును మధ్య నొక చిన్న సముద్రశాఖ మాత్రమే అడ్డుగానున్నది. కావున అబిసీనియా దేశీయులకును ఆసియాఖండవాసులకును ప్రాచీన నాగరికతయును జాతి లక్షణములును సమానములే. మొదట అరేబియా నుండి యీ దేశమునకు ప్రజలు వచ్చిరి. తరువాత ఆఫ్రికా దేశీయులతో వీరు వివాహములను జరిపిరి. కావుననే మహమ్మదీయులు యీ దేశీయులను పూర్వకాలము నుండియు ముఖ్య స్నేహితులుగా నున్నారు. మహమ్మదు ప్రవక్తకాలమునందలి శిష్యులను అరేబియా దేశీయులు బాధించుటచే వారు అబిసీనియాకు పారిపోయిరి. వారు సత్యనిరతులు మిత్రమును కోరరు. అందువలన అబిసీనియా వాసు వారిని బాగుగా నాదరించిరి. ఇప్పటికిని అబిసీనియాలో 100 కి 20 మంది వంతున మహమ్మదీయు లున్నారు. అబిసీనియా చక్రవర్తియొక్కయు ఆయన కుటుంబమువారి యొక్కయు ముఖాకృతి అందముగా నుండును. వారి ముఖములలో సెమిటిక్కుల లక్షణములు స్పష్టముగా కనబడును.

ఒకసారి నే నొక స్టీమరులో అమెరికా సంయుక్త రాష్ట్రములకు వెళ్లుచుంటిని. అప్పుడు అబిసీనియా రాజ కుటుంబమునకు చెందిన ఇద్దరు యువకులు గూడ దానిలో నుండిరి. భోజనముల గదిలో వారు కూర్చుండిన బల్లవద్దకు యూరపీయు లెవరును రాలేదు. అబ్బల్లవద్ద నా యొక్కమాత్రమే కూర్చుండిరి. నేనచటికి వెళ్లి యచట కూర్చుండుమనగా వారు చాల సంతసించిరి. ఒక భారతీయుడు ఆ స్టీమరులో గూడ నుండెను. ఆతడుగూడ మాబల్లవద్దనే కూర్చుండెను. ఆతడు యిండియాలో మత్స్యరాష్ట్రముకు చెందినవాడు. ప్రతిదినమును మేము ముగ్గురముమాత్రమే అబల్లవద్ద కూర్చుండి భుజించుచుంటిమి. ఆయువకులతో సంభాషించుటవలన పర్వతమయమగు అబిసీనియా దేశమునుగూర్చి ఆదేశమునందలి ప్రజలను గూర్చియును చాలవిషయములను నేను తెలుసుకొనగలిగితిని. అబిసీనియాను గురించి మేము మాట్లాడినప్పుడు వారివదనములు చాల వికసించుచుండెడివి. వారికనులలో నొక క్రొత్త ప్రకాశము కనబడుచుండెను. తమదేశముపై వారు గాఢమగు నభిమానము కలిగియున్నారని వారి ముఖవికాసము చెప్పకనే చెప్పుచుండెను. అమెరికా సంయుక్త రాష్ట్రములలో న్యూయార్కులో యింజనీరింగు నేర్చుకొనుటకు వారా స్టీమరులో బయలుదేరిరి. అబిసీనియాలో ట్సానా సరోవరము వద్ద నొక అమెరికా కంపెనీవారు ప్యారేజిపనిని ప్రారంభించిరి. వీరు యింజనీరింగు నేర్చుకొనివచ్చి అపనిలో చేరగోరిరి. తమ దేశము స్వాతంత్ర్యమును నిలుపుకొన గలిగినందులకు వారు చాల గర్వపడుచుండిరి.

మా చక్రవర్తి సికి గాఢమగు దైవభక్తి కలదు. మా చక్రవర్తిగూడ అస్తికుడే. సత్ప్రవర్తన యందు కార్యదక్షతయందు ప్రపంచములో మరే దేశాధిపతియును గూడ అబిసీనియా చక్రవర్తికి యీడు కాడు. ఇతడు అబిసీనియాలో బానిస పద్ధతిని చాలవరకు రూపుమాపగలిగెనని ఇంగ్లాండులోగూడ చాలమంది నాకెరిగించిరి. అదేశమున పరిస్థితులు చాల ప్రతికూలముగా నుండినను చక్రవర్తి తన ప్రయత్నములో చాలవరకు కృతకృత్యుడగుట చాల ప్రశంసనీయమే యగును. అదియింకను పూర్తిగా తొలగలేదని నేనెరుగుదును కాని చక్రవర్తి శక్తికొలది యీ పని చేయుచున్నాడని నాకు బాగుగా తెలియును. ఇట్టివిషయములు ప్రస్తుతస్థితిలో నందరికి ముఖ్యముగా తెలియవలయును. నాకుతెలియని విషయములు కూడమరికొన్ని యుండవచ్చును. ఆసియా ఖండమువారితో చాల దగ్గర సంబంధముగల అబిసీనియా దేశీయులనుగూర్చి నాకు తెలిసిన మంచివిషయములను లోకమునకు వెల్లడించుట నా నవధర్మమనియే నేను తలచుచున్నాను. ఇట్టిదేశముపైని ఇటలీదేశమువారు యుద్ధమును ప్రారంభించుటకు సిద్ధముగానున్నారని వినుటవలన నాకధికమగు విచారము కలుగుచున్నది. నా యౌవనదశలో నేను ఇటలీని అదేశీయులగు గారిబాల్డి, మజ్జీనీ వంటి ప్రజానాయకులను భక్తిపూర్వకముగ నారాధించుచుంటిని. ననటలో నెట్టియతిశయోక్తియును లేదు. అప్పుడు స్వాతంత్ర్యమును బడయుటకు ఇటలీవారు చాల ప్రయత్నములను చేయుచుండిరి. అట్టి ఇటలీదేశీయులను నేనుమిక్కిలి హెచ్చుగా గౌరవించుచున్న యిటలీమిత్రులును ఇప్పుడైనను పూనుకొని యీయుద్ధము జరుగకుండ చేయవలెనని నేను కోరుచున్నాను. ఇండియాలో నున్న యిటలీదేశీయులలోగూడ నాకట్టిమిత్రులు చాలమంది కలరు

టప్పాసొత్తు దుర్వినియోగము

పోయిన మంగళవారము సెప్టెంబరు 3 వ తేదినాడు హైద్రాబాదు ఫౌజ్దారి నాజం అవ్వల్, హమీదుఅలీఖాన్ గారు విచారించిన ఒక మొకద్దమాలో యింతేకరకుపలక్పేటటప్పా ఖానాఅధికారియగు అబ్దుల్ అజీజ్ కాద్రిగారి పై రూ 17000 ల వరకు టప్పాఖానా ద్రవ్యమును అపహరించిరను నేరము మోపబడెను. ప్రాసెక్యూషన్ చేసినవారి వాదమిది. 1343 ఫసలీ (1934) లో నేరస్థుడు కొంతమొత్తమును అపహరించెను. ఈవిషయమును టప్పా అధికారులుకనుగొని పోలిసువారలకు తెలియబరచిరి. యీవిషయమై విచారణజరుగుచున్నప్పుడు నేరస్థుడు యిక తనఅరెస్టుజరుగునని రూఢి చేసికొని మరికొంతద్రవ్యమపహరించి పరారిచిత్తగించెను. హైద్రాబాదునగరఖుఫ్యాపోలీసువారు విచారణచేసి నేరస్థుని అగ్రాలో అరెస్టు చేయగలిగిరి. నేరస్థుడు నేరమునంగీకరించుచు తానెప్పుడెప్పుడు యెంత మొత్తములను అపహరించినదియుచెప్పి, చిన్నచిన్న విషయములలోగూడ కిరనముగ జూచుటచే తానట్లు అపహరించుటకు ప్రేరేపించబడెననియు చెప్పెను. నేరస్థుడు నేరమును అంగీకరించుటచే మొకద్దమా విచారణను అలస్యములేకుండ సెషన్సుకుపంపవచ్చునని పోలీసువారు కోరిరి. నాజింగారు అదేప్రకారము ఆజ్ఞనిచ్చిరి.

బాలికలఉన్నత పాఠశాల, హైద్రాబాదు

దాదాబాయ్ నౌరోజి జయంతి

బుధవారము సాయంకాలము దాదాబాయి నౌరోజి వర్ధంత్యుత్సవము శ్రీమతి ఖుర్షీదుగారి ఆధ్యక్షతక్రింద జరుపబడినది. అధ్యక్షురాలు బొంబాయిలోని దాదాబాయి స్మారకసంఘమునకు కార్యదర్శినిగా పనిచేయుచు స్త్రీ శాలయందు పుస్తకాలయము, వ్యనమందిరమును స్థాపించుటయందు తోడ్పడిరి. అధ్యక్షురాలి ప్రారంభోపన్యాసము ఆంగ్లేయభాషయందు జరుపబడెను. దానిభాషాంతరీకరణము శ్రీమతి వి. సుందరమ్మగారొనర్చిరి. బాలికలు ప్రార్థన సలిపిరి. మహాత్మునియా దేశము సేవమును గురించి ఆంగ్లేయభాషయందు గనిచెపబడెను. బాలికలు సంగీతమునుపాడిరి. సావిత్రి పుస్తకాలయనివేదిక జదివెను. సుశీల, జానకీబాయిగార్లు దాదాజీనిగురించి జీవితచరిత్రలోని సంగతులను ముచ్చటించిరి. రాసలీలకోలాటము బాలికలతిమనోహరముగ జరిపిరి. మాతృభారతి జయంత్యుత్సవము శ్రావణపౌర్ణమినాడు దర్బారునకు రాజాబహదురు వేంకటరామారెడ్డి ఓ.బి.ఇ., బోజంనరసింహులుగార్లచే వాగ్దానమొనర్చబడిన రజతపతకములు అధ్యక్షురాలిచే ఇప్పించబడెను. అధ్యక్షురాలు 24 విలువగల గ్రంథములను నిలయమునకు దయచేసిరి. కవిరాళమగు 20 కల్దారు రూపాయలు గూడ నొసగబడెను. (విలేఖరి)

Printed and Published by G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Editor K. Balakrishna Reddy